


గీతలు

విచారణ

గీతా కదంబము-2





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సాధన గ్రంథ మండలి : ౨౬.

గీతా కదంబము

ద్వితీయ దళము

అనువాదకుడు

గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి

ప్రకాశకులు

సాధన గ్రంథమండలి, తెనాలి.

షట్పదీ

శ్రీమ దాచార్యస్వామి విరచితా

అవినయ మపనయ విష్ణో! శమయ విషయమృగతృష్ణామ్,
భూతదయాం విస్తారయ తారయ సంసారసాగరతః. ౧

దివ్యధునీమకరందే పరిమల పరిభోగ సచ్చిదానందే,
శ్రీపతిపదారవిందే భవభయఖేదచ్ఛిదే వందే. ౨

సత్యపి భేదాపగమే నాథ! తవాహం న మామకీన స్త్వమ్,
సాముద్రో హి తరంగః క్వచన సముద్రో న తారంగః. ౩

ఉద్ధృతనగ! నగభిదనుజ! దనుజకులామిత్ర! మిత్రశశిదృష్టే!
దృష్టే భవతి ప్రభవతి న భవతి కిం భవతిరస్కారః? ౪

మత్స్యాదిభి రవతారై రవతారవతావతా సదా వసుధామ్,
పరమేశ్వర! పరిపాల్యో భవతా భవతాపభీతోఽహమ్. ౫

దామోదర! గుణమందిర! సుందరవదనారవింద! గోవింద!
భవజలధిమథనమందర! పరమం దర మపనయ త్వం మే. ౬

నారాయణ! కరుణామయ! శరణం కరవాణి తావకౌ చరణౌ,
ఇతి షట్పదీ మదీయే వదనసరోజే సదా వసతు. ౭

మనవి

మహాశయులారా!

సాధన గ్రంథ మండలికి ఎనిమిదవ సంవత్సరము జరుగు చున్నది. ఈ సంవత్సర మింతవరకు, శంకర గ్రంథ రత్నావళి, ప్రథమ సంపుటము మాత్రము వెలువడినది. నేటివరకు మరల గ్రంథము వెలువడకుండుటకు మండలికి తగిన ఆర్థిక సంపద లేక పోవుటయే ప్రధాన కారణము.

ఇట్టి ఉత్తమ గ్రంథముల, సాధక పారక లోకమున కంది చ్చుటయందుగల, మండలి ఉత్సాహమునకు తగినంత, ప్రోత్సాహ సాహాయ్యముల కోరుచుంటిమి. సంపూర్ణ సహకారమిచ్చి, మండలి కృషిని ఫలవంతము చేయగలరని విశ్వసించు చుంటిమి.

ప్రస్తుతము, గీతాకదంబము ద్వితీయదళమును, మీ కరకమలములం దుంచుచుంటిని. ఈ 'గీతాకదంబ' మను శీర్షికతో పురాణాదులలోని గీతల నన్నిటిని ప్రచురించుటయందలి మా ఆశయము తమకు విదితమె. గీతాకదంబము ప్రథమ దళమునకు వలెనె, ఈ ద్వితీయదళమునకు కూడ, సుమధురమగు, అనువాదమును వ్రాసియిచ్చిన, శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి గారికి, ఎంతయు కృతజ్ఞుడను.

శ్రీశంకరాచార్యులవారి గ్రంథములన్నియు, మూలానువాదముతో, 24 సంపుటములుగ వెలువరించు మా ప్రయత్నము తమకు విదితమె. ఈ మహాకార్యమునకు, ఆంధ్రుల సంపూర్ణ సహకారము కావలయును. సాధన గ్రంథ మండలి పోషకవర్గము, ఒక్కొక్కరు ఒక్కొక సభ్యుని చేర్పించిన,

ప్రస్తావన

గీతాకదంబము ప్రథమ దళము, వరుసగా ౧. గోపికా గీత, ౨. భ్రమర గీత, ౩. భిక్షు గీత, ౪. హంస గీత, ౫. అవధూత గీత, అను ఐదు గీతలతో ప్రకటిత మైనది.

ఇపుడీ ద్వితీయ దళము, వరుసగా, ౬. ఐల గీత, ౭. శ్రుతి గీత, ౮. శ్రీరామ గీత, ౯. యమ గీత, ౧౦. వేణు గీత, ౧౧. యుగళ గీత, అను ఆఱు గీతలతో ప్రకటిత మగుచున్నది. వీనిలో, ఐల గీత, శ్రీమద్భాగవతము ఏకాదశ స్కంధమున ఇరువది యాఱవ యధ్యాయమున నున్నది. శ్రుతి గీత, శ్రీమద్భాగవతము దశమ స్కంధమున ఎనుబదియేడవ యధ్యాయమున నున్నది. శ్రీరామ గీత, శ్రీమ దధ్యాత్మరామాయణమున ఉత్తరకాండమున ఐదవ సర్గమున నున్నది. యమ గీత, విష్ణు పురాణమున తృతీయాంశమున సప్తమాధ్యాయమున నున్నది. వేణుగీత, శ్రీమద్భాగవతము దశమస్కంధమున ఇరువది యొకటవ అధ్యాయమున నున్నది. యుగళగీత, శ్రీమద్భాగవతము దశమస్కంధమున ముప్పదియైదవ యధ్యాయమున నున్నది.

ప్రథమదళమునందలి నియమములే ఈ ద్వితీయదళమున గూడ పాటింపబడినవి. ఇట్లే అన్ని దళముల యందును నియమములు పాటింపబడ గలవు. అన్ని దళములలో అన్ని గీతల సంఖ్య పూర్ణముగా నుండుటకై ప్రథమాదిదళముల యన్నిటి యందును గీతలసంఖ్య క్రమముగా నీయ దలచితిమి.

ఇట్లే క్రమముగా పాఠక సాధక లోకముల అభిమాన విశేషమున గీతాకదంబ దళ ప్రకటనమును గావింతుము.

ప్రకాశకులు

గీతాకదంబము

ద్వితీయ దళము

విషయ సూచిక

౬. ఐలగీత

ఐలగీత శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున షడ్వింశాధ్యాయమున నిబద్ధము. దుష్టసంగమువలన యోగమునకు విఘాతము కలుగును. సాధుసంగము వలన యోగనిష్ఠ పరాకాష్ఠ నందుకొనును. కావున యోగి యగువా డెవడును సంగమున దవ్వులఁ పడ గూడదు. ప్రమాదవశమున నట్టిది యెన్నడేని సంభవించినను, జాగరూకుడై, యతడు మనస్సును నిరోధించి, విముఖుడు కావలెను. ఆనందానుభవాత్ముడగు పరబ్రహ్మమునందు నిశ్చయముగా మనస్సును నిలిపి, తన పరమలక్ష్యమును సాధింపవలెను – అని ఉద్ధవునకు బోధించుచు, శ్రీకృష్ణ భగవానుడీ ఐలగీత నుపదేశించెను.

శ్రీ భగవానువాచ

మల్లక్షణ మిమం కాయం లబ్ధ్వా మద్ధర్మ ఆస్థితః,
ఆనందం పరమాత్మాన మాత్మస్థం సముపైతి మామ్. ౧

గుణమయ్యా జీవయోన్యా విముక్తో జ్ఞాననిష్ఠయా,
గుణేషు మాయామాత్రేషు దృశ్యమానే ష్వవస్తుషు,
వర్తమానోఽపి న పుమాన్ యుజ్యతే వస్తుభి ర్గుణైః. ౨

సంగం న కుర్యా దసతాం శిశ్నోదరతృపాం క్వచిత్,
తస్యానుగ స్తమ స్యంధే పత త్యంధానుగాంధవత్. ౩

శ్రీ భగవంతుడనెను

మత్స్వరూప జ్ఞాపకమైన యీ నరశరీరమును బొంది మద్భక్తిధర్మమునందు స్థిరముగా నిలుచువాడు, నియంతృత్వముతో నాత్మయందేయున్నట్టియు, ఆనందస్వరూపుడైనట్టియు, పరమాత్ముడైనట్టియు నన్నే పొందును. ౧

త్రిగుణమయమైన జీవోపాధినుండి విముక్తుడై జ్ఞానము గలిగి వర్తిలుపురుషుడు, మాయామాత్రములైన ప్రకృతికార్యములయందు ప్రవర్తిలుచున్నను, అయథార్థములైన వస్తువులను దేహాదులను దనవిగా దలంచుచున్నను, ఆ గుణములతో గాని, ఆ వస్తువులతో గాని, సంగమును పొందడు. అవి వాని కంటనేరవు. ౨

శిశ్నోదరపరాయణులైన దుర్జనులతో నేనాడును ఎక్కడను సంగము గావింపరాదు. అట్టివారిలో నేయొకనినేని అనుసరించువాడు, గ్రుడ్డివాని ననుసరించి పోయిన గ్రుడ్డివాడువలె, భయంకరమైన తమోంధకూపమున గూలిపోవును. ౩

ఐళ స్సమ్రా డిమాం గాథా మగాయత బృహచ్ఛ్రవాః,
ఉర్వశీవిరహా న్ముహ్యా న్నిర్విణ్ణః శోకసంయమే. ౪

త్యక్త్వాత్మానం వ్రజంతీం తాం నగ్న ఉన్మత్తవ న్నృపః,
విలప న్నన్వగా జ్జాయే! ఘోరే! తిష్ఠేతి విక్లబః. ౫

కామా నతృప్తోనుజుషన్ క్షుల్లకాన్ వర్షయామినీః,
న వేద యాంతీ ర్నాయాంతీ రూర్వశ్యాకృష్టచేతనః. ౬

సుప్రసిద్ధుడగు పురూరవచక్రవర్తి ఊర్వశీవిరహావశమున మిక్కిలి వగచి, వగచి, తుదకు శోకము నడంచినై చికొని నిర్విణ్ణుడై ఈగాథ నొకదానిని గానము చేసెను. ౪

తన్ను వదలివైచి వెళ్ళిపోవుచున్న ఆ ఊర్వశిని, ఉన్మత్తుడై దిగంబరుడై వెన్నంటి, ఓ ప్రియురాలా! నిష్కరుణురాలా! పోకుము! పోకుము! నిలువుము! నిలువుము! అని దీనుడై బిగ్గరగా బిలిచి బ్రతిమాలుకొనుచు, ఆ పురూరవుడు, మిక్కిలి విలపించుచు పరుగు లిడుచు ననుసరించెను. ౫

అనేక సంవత్సరము లా పురూరవుడు వచ్చుచు బోవుచు నున్న రాత్రుల నేమాత్రము గమనింపక నీచములైన కామసుఖములను దనివి నసక, ఆ యూర్వశితో తదాకృష్టచిత్తుడై భోగించి యుండెను. నాటికిని తృప్తి నొందియుండనికతన ఆత డట్లామెను వేడుకొనుచు, విలపించుచు, వెన్నంటెను. ౬

పురూరవు డనెను

అహో! కామకలుషీకృత చిత్తుడనై పోయిన నా మోహము నేమని యనవలె? ఇది నిరవధికముగా పెరిగిపోయినది.

ఐళ ఉవాచ

అహో! మే మోహవిస్తారః కామః కశ్మలచేతసః,
దేవ్యా గృహీతకంఠస్య నాయుఃఖండా ఇమే స్మృతాః. ౭

నాహం వేదాభినిర్ముక్తః సూర్యో వాభ్యుదితోఽముయా,
ముషితో వర్షపూగానాం బతాహాని గతా న్యుత. ౮

అహో మ ఆత్మసమ్మోహో! యేనాత్మా యోషితాం కృతః,
క్రీడామృగ శ్చక్రవర్తీ నరదేవశిఖామణిః. ౯

సపరిచ్ఛద మాత్మానం హిత్వా తృణ మివేశ్వరమ్,
యాంతీం స్త్రియం చాన్వగమం నగ్న ఉన్మత్తవ ద్రుదన్. ౧౦

ఆ ఊర్వశిబాహుబంధములలో బడియుండి, రాత్రిరూపములుగా ఖండఖండములుగా తఱిగిపోవుచున్న నా యాయువునే గమనింప నేరనైతిని. ౭

అక్కటా! ఊర్వశిచేత నే నెంతయు వంచితుడనైనాను. ఆమెతోడి సుఖములలో దగిలియుండి సూర్యు డుదయించినదియు, అస్తమించినదియు, ఎన్ని దినములు పక్షములు నెలలు సంవత్సరములు గడచినదియు, తెలియకపోతిని. ౮

ఆహా! నా మోహపరాధీనత్వము నేమనవలె? నరదేవ శిఖామణినై మహాచక్రవర్తినై పేరు గాంచిన నే నొకస్త్రీచే క్రీడామృగము గావింపబడితిని. ౯

సపరికరుడనై మహావిభవకలితుడనై మహారాజనైన నన్ను గడ్డిపరకనువలె వదలివైచి వెళ్ళిపోవుచున్న స్త్రీ ననుసరించి, నగ్నుడనై ఉన్మత్తుడువలె విలపించుచు వెంటబడి పోతిని. ౧౦

కుత స్తస్యానుభావః స్యా త్తేజ ఈశిత్వ మేవ వా,
యోఽన్వగచ్ఛం స్త్రియం యాంతీం ఖరవ త్పాదతాడితః. ౧౧

కిం విద్యయా కిం తపసా కిం త్యాగేన శ్రుతేన వా,
కిం వివిక్తేన మౌనేన స్త్రీభి ర్యస్య మనో హృతమ్. ౧౨

స్వార్థ స్యాకోవిదం ధి జ్మాం మూర్ఖం పండితమానినమ్,
యోఽహ మీశ్వరతాం ప్రాప్య స్త్రీభి ర్గోఖరవ జ్జితః. ౧౩

సేవతో వర్షపూగా న్మే ఊర్వశ్యా అధరాసవమ్,
న తృప్య త్యాత్మభూః కామో వహ్ని రాహుతిభి ర్యథా. ౧౪

కాలితో తన్నినను విడువక ఆడుగాడిదను మగగాడిద వలె, తిరస్కరించిపోవుచున్న స్త్రీ ననుసరించి పోసాగిన నాకు మహానుభావత్వముగాని, తేజస్త్వముగాని, చక్రవర్తిత్వముగాని, యుండి, యేమి ప్రయోజనము? ౧౧

స్త్రీలచే నపహరింపబడిన మనస్సు గలవానికి విద్యగాని, తపస్సుగాని, త్యాగముగాని, శ్రుతముగాని, ఏకాంతసేవిత్వము గాని, మౌనముగాని, యుండి యేమి లాభము? ౧౨

ఛీ! ఛీ! నేను వట్టి మూఢుడను పండితమ్మన్యుడను అయి, స్వపురుషార్థము నేమియు గుర్తింప నేరని అజ్ఞుడ నయి పోయినాను. చక్రవర్తిపదవిని బొందియుండియు, అక్కటా! స్త్రీలచేత, పశువువలె, గాడిదవలె జయింపబడితిని. ౧౩

పెక్కేండ్లు విడువక ఊర్వశియధరామృతమును పానము చేసినను, నామనస్సున గలిగిన కామము, ఆహుతులతో అగ్ని హోత్రము వలె, ఇసుమంతయు తృప్తి గొనకున్నది. ౧౪

పుంశ్చల్యాపహృతం చిత్తం కో న్వన్యో మోచితుం ప్రభుః,
ఆత్మారామేశ్వర మృతే భగవన్త మధోక్షజమ్ ? ౧౫

బోధితస్యాపి దేవ్యా మే సూక్తవాక్యేన దుర్మతేః,
మనోగతో మహామోహో నాపయాత్యజితాత్మనః. ౧౬

కి మేతయా నోపకృతం రజ్జ్వా వా సర్పచేతసః,
ద్రష్టుః స్వరూపావిదుషో యోఽహం యదజితేన్ద్రియః. ౧౭

పుంశ్చలి యగు స్త్రీచే నపహరింపబడిన మనస్సును ఆత్మారాముడు అధోక్షజుడు భగవంతుడు నగు పరమేశ్వరుడు తక్క, మఱియింకొక డెవ్వడు వదలింప గలడు ? ౧౫

ఆ ఊర్వశీదేవి, "శ్రు.— పురూరవో మా మృథా మా ప్రతప్తో మా త్వా వృకాసో అశివాస ఉక్షన్, న వై స్త్రైణాని సఖ్యాని సంతి సాలావృకాణాం హృదయాని చైతా" ఇత్యాది సూక్తవాక్యములతో స్పష్టముగా బోధించినను, అజితాత్ముడ నైన నామనస్సున నుద్భవించిన మహామోహము తొలగి పోకున్నది. ౧౬

రజ్జువును జూచి భ్రమించి యథార్థస్వరూపము నెఱుగక పామని తలచుచో, వానికి నిజముగా ఆత్రాడు చేసిన దోష మేమి ? ఆదోషము ఆభ్రమపడిన యజ్ఞునిదేకదా ? అట్లే వాస్తవమున ఊర్వశి కామావిలచిత్తుడ నగు నాయెడ గావించిన అపరాధ మేమున్నది ? నేనే అజితేంద్రియుడనై అట్లయినాను. ౧౭

మలినమై దౌర్గంధ్యాదులకు నెలవై అపవిత్రమైన యీ శరీర మెక్కడ ! సౌమనస్యము అనగా పూవులకువలె సౌగం

క్వాఽయం మలీమసః కాయో దౌర్గంధ్యాద్యాత్మకోఽశుచిః,
క్వ గుణాః సౌమనస్యాద్యా హ్యధ్యాసోఽవిద్యయా కృతః. ౧౮

పిత్రోః కిం స్వం ను భార్యాయాః స్వామినోఽగ్నేః శ్వగృధ్రయోః,
కిమాత్మనః కిం సుహృదామితి యో నావసీయతే. ౧౯

తస్మిన్ కళేబరేఽమేధ్యే తుచ్ఛనిష్ఠే విషజ్జతే,
అహో సుభద్రం సునసం సుస్మితం చ ముఖం స్త్రియః. ౨౦

ధ్యము సౌకుమార్యము మున్నగు గుణము లెక్కడ? అజ్ఞాన వశముననే అధ్యాస గావింపబడుచున్నదిసుమా! అజ్ఞానవశము ననే సౌమనస్యాది గుణములు హేయమగు కాయమునందు స్వపరికల్పితము లగుచున్నవి. ౧౮

ఈ శరీరము కన్నతలిదండ్రులదా? భోగప్రదమైన భార్యదా? పోషకుడైన యజమానునిదా? తుదికి దహింప జేయు నగ్నిహోత్రునిదా? లేక కొఱికి తిను శ్వగృధ్రాదులదా? తత్కృతములగు శుభాశుభముల ననుభవించు తనకే సంబంధించి నదా? ఉపకారులగు మిత్రులదా? ఇది యెవరికి సంబంధించి నది? ఎవరి కభిమానపాత్ర మైనది? నిశ్చయముగా తెలియ బడదు. ౧౯

అమేధ్యమై తుట్టతుదకు క్రిమ్ళి పురుగులుపడి, విణ్మూత్ర లక్షణమై, భస్మమై పోవు నీ కళేబరమునందు మూఢు డగు వాడు, ఆహా! ఈ స్త్రీముఖ మెంత అందముగా నున్నది? ము క్కెంత ముచ్చటగా నున్నది? అని తలచి, ప్రియముగా భావించి సక్తు డగుచున్నాడు. ఆశ్చర్యము! ౨౦

త్వఙ్మాంస రుధిర స్నాయు మేదో మజ్జాస్థి సంహతౌ,
విణ్మూత్రపూయే రమతాం క్రిమీణాం కియ దంతరమ్ ? ౨౧
తథాపి నో విషజ్జేత స్త్రీషు స్త్రైణేషు చార్థవిత్,
విషయేంద్రియసంయోగా న్మనః క్షుభ్యతి నాన్యథా. ౨౨
అదృష్టా దశ్రుతా ద్భావా న్న భావ ఉపజాయతే,
అసంప్రయుంజతః ప్రాణా౯ శామ్యతి స్తిమితం మనః. ౨౩
తస్మా త్సంగో న కర్తవ్యః స్త్రీషు స్త్రైణేషు చేంద్రియైః,
విదుషా మ ప్యవిస్రబ్ధః షడ్వర్గః కిము మాదృశామ్ ? ౨౪

చర్మము, మాంసము, రక్తము, స్నాయువులు, మేదస్సు మజ్జ, ఎముకలు మున్నగువాని ప్రోవై విణ్మూత్రములతో నిండి యుండు నీ శరీరమునందు రమించు మనుజులకును క్రిములకును భేద మేమి ? ౨౧

కావున వివేకవంతు డగువా డెవ్వడును, స్త్రీలతోడను, స్త్రీసక్తు లగువారితోడను, సంగమును పెట్టుకొనరాదు. మనస్సు విషయేంద్రియసంయోగమువలన జలించి వికల మగునుగాని, మఱొక్క తెఱగున గానేరదు. ౨౨

మున్ను తా జూడనట్టియు, విననట్టియు, విషయమువలన తనమనస్సులో, దానినిగుఱించిన విచారమే పుట్టదు. కావున, ఇంద్రియములను విషయములపై బోనీక అరికట్టువానికి, మనస్సు స్తిమితమై చలింపక నిలిచి శమము నొందును. ౨౩

కావున స్త్రీలతోడను, స్త్రీసక్తు లగువారితోడను, ఎన్నడును ఎవ్వడును సంగము గావింపరాదు, విద్వాంసు లగువారల కేని, ఇంద్రియషడ్వర్గము నమ్మదగినది కా దనిన, ఇక మాబోంట్ల విషయమును మఱివేఱె చెప్పనేల ? ౨౪

శ్రీకృష్ణ ఉవాచ

ఏవం ప్రగాయన్ నృపదేవదేవ
స్స ఊర్వశీలోక మథో విహాయ,
ఆత్మాన మాత్మ న్యవగమ్య మాం వై
ఉపారమత్ జ్ఞానవిధూతమోహః. ౨౫

తతో దుస్సంగ ముత్సృజ్య సత్సు సజ్జేత బుద్ధిమాన్,
సంత ఏతస్య ఛిందంతి మనోవ్యాసంగ ముక్తిభిః. ౨౬

సంతోఽనపేక్షా మచ్చిత్తాః ప్రశాంతా స్సమదర్శినః,
నిర్మమా నిరహంకారా నిర్ద్వంద్వా నిష్పరిగ్రహాః. ౨౭

శ్రీకృష్ణుడు చెప్పెను

అని తలచి గానము చేయుచు, చక్రవర్తిచూడామణి యగు పురూరవుడు, ఊర్వశీలోకేచ్ఛను బాసి, పరమాత్మ నగు నన్ను మనస్సున నిలిపి, సాక్షాత్కారము గావించుకొని, జ్ఞానము చేత నెల్లమోహములను దొలగించుకొని, ముక్తు డయ్యెను. ౨౫

కావున, బుద్ధిమంతు డగువాడు, దుస్సంగమును వదలి, సత్సంగమును గావించుకొనవలెను. అట్లు కావించినచో, సత్పురుషు లాతని మనోవ్యాసంగమును తగునుక్తులతో వదలించి వేయుదురు. ౨౬

సత్పురుషు లగువారు నిరపేక్షులు, మచ్చిత్తులు, ప్రశాంతులు, సమదర్శులు, నిర్మములు, నిరహంకారులు, నిర్ద్వంద్వులు, నిష్పరిగ్రహులు నై యుందురు. ౨౭

తేషు నిత్యం మహాభాగ! మహాభాగేషు మత్కథాః,
సంభవంతి హి తా నృణాం జుషతాం ప్రపునం త్యఘమ్. ౨౮

తా యే శృణ్వంతి గాయంతి హ్యనుమోదంతి చాదృతాః,
మత్పరాః శ్రద్ధధానాశ్చ భక్తిం విందంతి తే మయి. ౨౯

భక్తిం లబ్ధవతః సాధోః కి మన్య దవశిష్యతే?
మ య్యనంతగుణే బ్రహ్మ ణ్యానందానుభవాత్మని. ౩౦

యథోపశ్రయమాణస్య భగవంతం విభావసుమ్,
శీతం భయం తమోఽప్యేతి సాధూన్ సంసేవత స్తథా. ౩౧

మహాభాగులగు ఆ సత్పురుషులు, నిరంతరము నాకథలనే కొని విచారించుచుందురు. ఆ కథలు, పరమపవిత్రములైనవి. అవి, వినువారలపాపములను దొలచివేసి, వారిని పవిత్రుల నొనరించును. ౨౮

ఆ కథలయం దాదరము నిలిపి, శ్రద్ధతో వినువారు, గానము చేయువారు, అనుమోదించువారు, మత్పరులై, నాయందు శ్రద్ధ గలిగి, నాయందు భక్తిని బొందుదురు. ౨౯

అనంతగుణుడనై, కేవలానుభవానందాత్ముడనై, పరబ్రహ్మ నగు నాయందు భక్తిని బొందిన సాధువున కింక గావలసిన దేమున్నది? వాని కింకేది కొదువ? ౩౦

సూర్యభగవాను డుదయించినపిమ్మట శీతబాధ నశించునట్లు, సాధువులసేవ బూనినవానికి, ఆగామికర్మాదిజాడ్యము, ఆగామిసంసారభయము, తన్మూలమైన అజ్ఞానము, నశించిపోవును. ౩౧

నిమజ్జ్యోన్మజ్జతాం ఘోరే భవాబ్ధౌ పరమాయణమ్,
సంతో బ్రహ్మవిద శ్శాంతా నౌర్దృఢేవాప్సు మజ్జతామ్. ౩౨

అన్నం హి ప్రాణినాం ప్రాణ ఆర్తానాం శరణం త్వహమ్,
ధర్మో విత్తం నృణాం ప్రేత్య సంతోఽస్మా ద్బిభ్యతోఽరణమ్.

సంతో దిశంతి చక్షూంషి బహి రర్క స్సముత్థితః,
దేవతా బాంధవా స్సంత స్సంత ఆత్మాహ మేవ చ. ౩౪

నీటిలో మునిగిపోవువారికి పడవవలె, ఘోరమైన భవ సముద్రమునందు మునుగుచు తేలుచు కొట్టుకొని పోవువారలకు బ్రహ్మవేత్తలు శాంతులు నగు సత్పురుషులే దిక్కుసుమా! ౩౨

ప్రాణధారులకు అన్నమే ప్రాణము, అనగా జీవనము. ఆర్తులగువారికి నేనే రక్షకుడను. పరలోకమున ధర్మమే రక్షకము. ఇహమందు ధనము రక్షకము. అట్లే ఈ సంసారపాతమునకు భయపడువారలకు సత్పురుషులే రక్షకులు. ౩౩

సత్పురుషులు సూర్యునికంటెను గొప్పవారు. సూర్యుడు లెస్సగా ఉదయించి బహిరవలోకనమునకు వీలుపడు నొక కంటిని మాత్రమే యిచ్చును. సత్పురుషు లట్లు గాదు. సగుణ నిర్గుణ జ్ఞానముల నుపదేశించి, ఆంతరికమైన చక్షువును దెఱపింతురు. కావున, సత్పురుషులే దేవతలు. సత్పురుషులే బంధువులు. సత్పురుషులే ఆత్మ. సత్పురుషులే నేనును. ౩౪

వైరసేన స్తతోఽప్యేవ మూర్వశ్యా లోకనిస్స్పృహః,
ముక్తసంగో మహీ మేతా మాత్మారామ శ్చచార హ. ౩౫

ఇతి శ్రీమద్భాగవతే ఏకాదశస్కంధే ఐలగీతం నామ
షడ్వింశోఽధ్యాయః.

ఇట్లు నిశ్చయించి వీరసేనకులోద్భవుడైన ఆ పురూరవ మహారాజు సైతము, ఊర్వశిని జూడవలె ననిగాని, ఊర్వశీలోకమున కేగవలె ననిగాని, కోరక నిస్స్పృహుడై, ముక్తసంగుడై, ఆత్మారాముడై, ఈ భూమిలో నెల్లెడ సంచరించెను. ౩౫

ఇది శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున ఐలగీత మను
ఇరువదియాఱవ యధ్యాయము.

౭ శ్రుతిగీత

శ్రుతిగీత శ్రీమద్భాగవతము దశమస్కంధమున ఎనుబది యేడవ యధ్యాయముగా శ్రీ వేదవ్యాసభగవానునిచే నిబద్ధము. ఇది అశేష సమామ్నాయ పురాణోపనిషద్రసము, అని అదే యధ్యాయమున నలుబదినాలుగవ శ్లోకమున నిర్వచింప బడినది. నిర్గుణము, అనిర్దేశ్యము నైన బ్రహ్మమునందు గుణవృత్తులైన శ్రుతివాక్యము లెట్లు సాక్షాత్తు అన్వయింప గలవు ? అని తన్నడిగిన ప్రశ్నకు సమాధానముగా పరీక్షిన్నరేంద్రునకు శుకయోగి, మునొక్కప్పుడు జనలోకములో జరిగిన బ్రహ్మసత్రయాగమున ఇదే ప్రశ్న రాగా, సనకాదులను శ్రోతలను జేసి, సనందనమౌని ప్రవచించిన విధానమున, నారాయణమహర్షి నారదునకిదే ప్రశ్నమునకు సమాధానముగా నిట్లుపదేశించె, —— నని శ్రుతిగీతోపాఖ్యానము నుపదేశించెను. నిద్రించుచున్న రాజును వందిమాగధులువలె సర్వలయము గావించి, ప్రళయాంతమున శయానుడై యున్న భగవానుని శ్రుతు లిట్లు స్తుతించిన వని యుపక్రమించి, ఈ శ్రుతిగీతమునందు సమస్తోపనిషద్రహస్యము నిర్వచింప బడినది. పురాణవాఙ్మయములో తత్త్వోపదేశకములైన ప్రధానఘట్టములలో, సుసమగ్రములైనవానిలో, శ్రుతిగీతను మించిన ఘట్టము లేనే లేదని చెప్పవచ్చును. అది అద్దాని పరంపరాద్వారముననే విదిత మగుచున్నది. ఎందును ఎట్లును సులభముగా సమాధానము కుదురని అన్ని సంశయములకును సమాధానము చెప్పి, ఈ శ్రుతిగీతాఘట్టము, హృదయగ్రంథితో పాటు భవగ్రంథినిగూడ అడచునదిగా నున్నది.

రాజోవాచ

బ్రహ్మన్ ! బ్రహ్మణ్యనిర్దేశ్యే నిర్గుణే గుణవృత్తయః,
కథం చరంతి శ్రుతయః సాక్షాత్ సదసతః పరే? ౧

శ్రీ శుక ఉవాచ

బుద్ధీంద్రియమనఃప్రాణాన్ జనానా మసృజ త్ప్రభుః,
మాత్రార్థం చ భవార్థం చ ఆత్మనే కల్పనాయ చ. ౨

సైషా హ్యుపనిషద్బ్రాహ్మీ పూర్వేషాం పూర్వజై ర్ధృతా,
శ్రద్ధయా ధారయే ద్య స్తాం క్షేమం గచ్ఛే దకించనః. ౩

పరీక్షిన్మహారాజ అనెను

బ్రహ్మజ్ఞుండ వగు ఓ శుకమహర్షీ! ఎట్లును నిర్దేశించుటకు వీలుపడనిదియు నిర్గుణము సదసత్పరము నగు బ్రహ్మమునందు గుణవృత్తులైన శ్రుతులెట్లు సాక్షాత్తు ప్రవర్తింప గలవు? ౧

సర్వప్రభు వగు భగవానుడు, జీవులకు అర్థ ధర్మ కామ మోక్షములనిమిత్తమై, బుద్ధిని ఇంద్రియములను మనస్సును ప్రాణములను సృజించెను. పరంపరగాగాని, సాక్షాత్తుగాగాని, సమస్తశ్రుతులకును బ్రహ్మమునందే పర్యవసానము. అంతియ గాక, ఈశ్వరుడు జీవులను మోక్షముకొఱకే సృష్టించుచున్నాడు. స్వరూపోపపాదనమునువినా ఆతడు పొందబడడు. కావున, ఏదేని యొక యోగ్యవృత్తి నాశ్రయించి, శ్రుత్యర్థమును గమనించి పరమేశ్వరు నెఱిగి కొనవలెను. ౨

సర్వశబ్దములు, సర్వశ్రుతులు, బ్రహ్మమునందే ముఖ్య వృత్తిని బొందుచున్నవి. వానికి తదన్యత్వ మేమాత్రమేనియు లేదు, అనుట నిశ్చయము. కావున, పూర్వోద్దిష్ట మగు నిది,

అత్ర తే వర్ణయిష్యామి గాథాం నారాయణాన్వితామ్,
నారదస్య చ సంవాదం ఋషే ర్నారాయణస్య చ. ౪

ఏకదా నారదో లోకాన్ పర్యటన్ భగవత్ప్రియః,
సనాతన మృషిం ద్రష్టుం యయౌ నారాయణాశ్రమమ్. ౫

యో వై భారతవర్షేఽస్మిన్ క్షేమాయ స్వస్తయే నృణామ్,
ధర్మజ్ఞానశమోపేత ఆకల్పా దాస్థిత స్తపః. ౬

బ్రహ్మనుగుఱించి బోధించు నతిరహస్య విషయము. దీనిని బ్రాహ్మ్యుపనిషత్తు అనవచ్చును. దీనిని పూర్వాతిపూర్వు లగు వామదేవాదులు, విచారించి, నిశ్చయించి, తమమనస్సులలో ధారణ చేసి యుండిరి. దానిని శ్రద్ధతో దెలిసి ధారణచేయువాడు ఆత్యంతిక క్షేమమును అనగా బ్రహ్మమునే పొందును. అతని కింక కోరదగినదికాని, పొందబడనిదికాని, యుండదు. ౩

ఈవిషయమున నొక పురాతనగాథ కలదు. అది నారద నారాయణమహర్షి సంవాదరూపమున నున్నది. అది, ప్రవర్తకుడగు నారాయణునితో నిర్భరమై యున్నది. కావున అతిపవిత్రమైనది. ౪

ఒకప్పుడు నారదుడు లోకసంచారము చేయుచు సనాతనుడగు నారాయణమహర్షిని జూడవలె నను కోరికతో నారాయణాశ్రమమున కేగెను. ౫

ఈ భారతవర్షమునందు నరులకు అభయరూప మగు క్షేమము, మోక్షరూప మగు స్వస్తి కలుగుటకై, ఆ నారాయణమహర్షి, ధర్మము, జ్ఞానము, శమము మున్నగువానితో గూడి, కల్పాదినుండియు తపము గావించుచున్నాడు. ౬

తత్రోపవిష్ట మృషిభిః కలాపగ్రామవాసిభిః,
పరీతం ప్రణతోఽపృచ్ఛ దిద మేవ కురూద్వహా ! ౭

తస్మా అవోచ ద్భగవా న్నృషీణాం శృణ్వతా మిమమ్,
యో బ్రహ్మవాదః పూర్వేషాం జనలోకనివాసినామ్. ౮

శ్రీ భగవా నువాచ

స్వాయంభువ ! బ్రహ్మసత్రం జనలోకేఽభవ త్పురా,
తత్రత్యానాం మానసానాం మునీనా మూర్ధ్వరేతసామ్. ౯

శ్వేతద్వీపం గతవతి త్వయి ద్రష్టుం తదీశ్వరమ్,
బ్రహ్మవాదః సంప్రవృత్తః శ్రుతయో యత్ర శేరతే. ౧౦

పరీక్షిన్మహారాజా ! ఆ యాశ్రమమున కలాపగ్రామవాసులగు ఋషులు పరివేష్టింపగా కూర్చుండియున్న ఆ నారాయణమహర్షి ని గాంచి మ్రొక్కి నారదు డిదియే ప్రశ్నించెను. ౭

అపు డా నారాయణమహర్షి, ఆ ఋషు లందఱు వినుచుండగా, నారదునితో, పూర్వము జనలోకనివాసులు, పూర్వులకంటె పూర్వులు నగు సనందనాదులు ప్రశ్నోత్తరరూపముగా చర్చించి చెప్పిన యీ విషయమునే యిట్లు చెప్పెను. ౮

శ్రీ నారాయణ మహర్షి చెప్పెను

నారదా ! పూర్వము జనలోకమున బ్రహ్మసత్రము జరిగెను. తల్లోకనివాసులు, ఊర్ధ్వరేతస్కులు, బ్రహ్మమానసపుత్త్రులు నగు సనకాది మహర్షు లద్దానిని జరిపిరి. ౯

ఆసమయమున నీవు శ్వేతద్వీపాధిపతి యగు పరేశ్వరుని జూడ గోరి శ్వేతద్వీపమున కేగియుంటివి. ఆ బ్రహ్మ

తత్ర హాయ మభూత్ ప్రశ్న స్త్వం మాం య మనుపృచ్ఛసి,
పరిహారాం శ్చ తాన్ సర్వాన్ వక్ష్యేఽహం శ్రుణు తేఽనఘ!

తుల్యశ్రుతతపశ్శీలా స్తుల్యస్వీయారిమధ్యమాః,
అపి చక్రుః ప్రవచన ఏకం శుశ్రూషవోఽపరే. ౧౨

సనందన ఉవాచ

స్వసృష్ట మిద మాపీయ శయానం సహ శక్తిభిః,
తదంతే బోధయాంచక్రు స్తల్లింగైః శ్రుతయః పరమ్. ౧౩

సత్రమునందు సనకాదులు బ్రహ్మవిచారమును జరిపిరి. అందు శ్రుతులుకూడ స్వయముగ పాల్గొనినవి. ౧౦

ఆ బ్రహ్మవాదమునందు నీవు నన్నడిగిన యీ ప్రశ్నయే వచ్చెను. అప్పు డీ విషయమున పుట్టిన పూర్వపక్షములను సిద్ధాంతములను అన్నిటిని సవిమర్శముగ నీకు జెప్పుచున్నాను. వినుము. ౧౧

తుల్యమైన శాస్త్రజ్ఞానము, తపస్సు, శీలము, గలిగి, శత్రుమిత్రోదాసీనులయందు తుల్యమైన భావమే గలిగి, అందఱును సమర్థులే అయియున్నను, ఆ సనకాదులు, సనందుని వక్తను గావించిరి. తక్కినవా రందఱు నప్పుడు శ్రోతలుగా బను పడిరి. అప్పుడు సనందను డిట్లు ప్రవచించెను. ౧౨

సనందనుడు చెప్పెను

తనచే సృజింపబడిన యీ బ్రహ్మాండము నంతయు నుప సంహరించి, నామరూపాది విభాగములతో గ్రహింప నలవి గాని యవస్థ నంది యున్న ప్రకృతి పురుష కాలాత్మకము లైన శక్తులతో సహా శయనించి నిదురించుచున్నవాడువలె

యథా శయానం సమ్రాజం వందిన స్తత్పరాక్రమైః,
ప్రత్యూషేఽభ్యేత్య సుశ్లోకై ర్బోధయం త్యనుజీవినః. ౧౪

శ్రుతయ ఊచుః

జయ జయ జ హ్యాజా మజిత! దోషగృభీతగుణాం
త్వ మసి య దాత్మనా సమవరుద్ధసమ స్తభగః,
అగజగదోకసా మఖిలశ క్త్యవబోధక! తే
క్వచి దజయాత్మనా చ చరతోఽనుచరే న్నిగమః. ౧౫

వర్తించుచున్న పరమపురుషుని, ప్రళయాంతమునందు శ్రుతులు మూర్తిమంతములై సమీపించి పరమపురుష సాధారణధర్మ ప్రకాశకములైన తల్లింగములతో మేలుకొలుప దొడగెను. ౧౩

నిద్రించుచున్న సమ్రాట్టును తదనుజీవులైన వందిమాగధులు ప్రభాతసమయమున సమీపించి, సుశ్లోకములైన తత్పరాక్రమములను బేర్కొనుచు మేలుకొలుపునట్లు శ్రుతులు పరమపురుషుని ప్రబోధింప మొదలిడెను. ౧౪

శ్రుతులు పలికెను

ఓ మహాపురుషా! జయ! జయ! సర్వోత్కర్షమును శాశ్వతముగా పొందుమా! ఓ అజితుడా! దోషములతో నిండియుండియు గుణమును ప్రదర్శించు స్వభావము గలిగి, జీవులకు సంసారమును దెచ్చిపెట్టు గుణమునకు ఆశ్రయమైన మాయను జయించివేయుము. నీవు స్వయముగా పరమైశ్వర్యము, వీర్యము, యశస్సు, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము అను షడ్గుణసంపదను పొంది యున్నవాడవు. స్థావరములు జంగమములు నగు శరీరములు గల జీవులలో నంతర్యామివై వాని

బృహ దుపలబ్ధ మేత దవయం త్యవ శేషతయా
యత ఉదయా స్తమయా వికృతే ర్మృదివావికృతాత్,
అత ఋషయో దధు స్త్వయి మనోవచనాచరితం
కధ మయధాభవంతి భువి ద త్తపదాని నృణామ్? ౧౬

యెల్ల శక్తులను గార్యోన్ముఖములను గావించువాడవు నీవే సుమా! సృష్ట్యాదిసమయమున మాయతో క్రీడించుచు, నిత్యములు ప్రపరమైశ్వర్యవత్త్వమున సత్యజ్ఞానానందైకరస మైన ఆత్మతో వర్తించు నిన్ను వేదము ప్రతిపాదించుచున్నది. ౧౫

బ్రహ్మమువలన బొడమి ఇంద్రాగ్న్యాదినామముల వ్యవహారమును గనుచున్న యీ సమస్తమును బ్రహ్మమే యని వేదాంతములు చెప్పుచున్నవి. అట్లు జగత్కారణ మగు ఆ బ్రహ్మవలననే యీ సమస్తము పుట్టి, మరల బ్రహ్మమునందే లయ మొందుచున్నది. ఒక్కటియే యైన మృత్పిండమువలన ఘటశరావాదులు పుట్టి భగ్నములై మరల ఆ మృత్తునందే లయ మొందుచున్నవి. అట్లగుటవలన ఆ మృత్తున కేమియు వికారము కలుగుట లేదు. అట్లే ఉత్పత్తిలయములకు గారణ మైనను బ్రహ్మ కెట్టి వికారము కలుగుటలేదు. అది స్వతస్సిద్ధముగా నిర్వికారము. అందువలన, మంత్రములును మంత్రద్రష్ట లగు మహర్షులును తమమనోవాగాచరితములను నీయందే నిలిపి, తమ మనస్సుతో నిన్నే ధ్యానించి, పలుకులతో నిన్నే నిరూపించుచు నున్నారు. అది సక్రమమే కదా. ఎట్లన — పాషాణములు ఇష్టికలు మున్నగువానిపై నడుగు లిడినను, అవి భూమిపై నిడి నట్లే యగుచున్నవికదా! మృద్వికారములైన పాషాణేష్టికాదులు భూమయములే యగుచున్నవిగాని, భూమికంటె వేఱుగుటలేదు.

ఇతి తవ సూరయ స్త్ర్యధిప తేఽఖిలలోకమల
క్షపణకథాఽమృతాబ్ధి మవగాహ్య తపాంసి జహుః,
కిముత పునః స్వధామవిధుతాశయకాలగుణాః
పరమ! భజంతి యే పద మజస్రసుఖానుభవమ్? ౧౭

దృతయ ఇవ శ్వసం త్యసుభృతో యది తేఽనువిధా
మహదహమాదయోఽండ మసృజన్ యదనుగ్రహతః,
పురుషవిధోఽన్వయోఽత్ర చరమోఽన్నమయాదిషు య
స్సదసతః పరం త్వ మథ యదే ష్వవశేష మృతమ్. ౧౮

అట్లే బ్రహ్మేంద్రాగ్నిరవీందుముఖాత్మకముగా వ్యవహారమును గనుచున్నను ఈజగము బ్రహ్మమువలననే పుట్టిన దగుటవలన బ్రహ్మకంటె వేఱు కానేరదు. ౧౬

జగజ్జన్మస్థితిలయములకు హేతుభూతుడ వైన ఓ ప్రభూ! అట్లు సర్వకారణుడవు ధ్యేయుడవు నీవే యగుటవలన వివేకవంతులగు పండితులు, అఖిలలోకముల మలములను దొలగించివైచు నీ కథాసుధాబ్ధియం దవగాహనము చేసి, తాపములను బోగొట్టుకొనుచున్నారు. అని చెప్పిన ఓ పరమపురుషుడా! స్వరూపస్ఫురణముచేత రాగాదిమనోవృత్తులను జరామరణాదులను శమింపజేసికొని అఖండానందానుభవమైన నీ స్వరూపమునే సేవించువారలవిషయము సింక జెప్పవలసిన దేమున్నది? ౧౭

నరులు నీయందు భక్తి కలిగి నిన్ననువర్తించువా రవుదు రేని, సఫలజీవనులే కాగలరు. అట్లు గాక, ప్రాణేంద్రియతర్పణ పరాయణులై శబ్దాదివిషయముల దగిలి లౌల్యమున వర్తింతు రేని, వారిని వాయుపూరితము లైన చర్మభస్త్రికలే యని యన

ఉదర ముపాసతే య ఋషివర్త్మసు కూర్పదృశః
పరిసరపద్ధతిం హృదయ మారుణయో దహరమ్,
తత ఉదగా దనంత! తవ ధామ శిరః పరమం
పున రిహ య త్సమేత్య న పతంతి కృతాంతముఖే. ౧౯

పలెను. ఎందువలన నన — సర్వకారణుడ వగు నీ యనుప్రవేశ రూప మగు నను గ్రహము వలననే సామర్థ్యమును పొంది మహ దహంకారాదులు అండమును సృజించినవి. అంతియగాక — అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనంద మయము లనెడు పంచకోశములయందును తుదిదై పురుష విధమై యన్వయించి యుండి పుచ్ఛముగా నభిహిత మగు నానందమయము నీవేసుమా! సదసదాత్మకమగు నన్నమయాది కముకంటెను పరుడవు అనగా తత్సాక్షీభూతుడవును నీవే. అవి నశించినను అబాధ్యముగా మిగిలియుండు ఋతము అనగా సత్యము సయితము నీవేసుమా! ౧౮

ఋషిసంప్రదాయమార్గములలో స్థూలదృష్టు లగువారు కొందఱు మణిపూరకస్థిత మగు బ్రహ్మ నుపాసింతురు. సూక్ష్మ దృష్టు లైన అరుణివంశ్యులు దహరము అనగా సూక్ష్మ మగు హృదయమును అనగా అనాహతచక్రస్థిత మగు బ్రహ్మము నుపా సింతురు. ఎందువలన నన — హృదయము సమస్తనాడీప్రసారమున కును మార్గము. హృదయములోనుండి శతసంఖ్యాకము లైన నాడులును, సుషుమ్నయు పోవుచున్నవి. సుషుమ్న నిన్ను బడయుటకు దగుస్థానము. అది మూలాధారమునుండి హృదయ మధ్యముద్వారా ఊర్ధ్వముగ వెడలి, జ్యోతిర్మయము శ్రేష్ఠము నగు బ్రహ్మరంధ్రమువఱకు నధిగమించి యున్నది. ఆసుషుమ్న

స్వకృతవిచిత్రయోనిషు విశ న్నివ హేతుతయా
తరతమత శ్చకా స్త్యనలవత్ స్వకృతానుకృతిః,
అథ వితథా స్వమూ ష్వవితథం తవ ధామ సమం
విరజధియోన్వయం త్యభివిపన్యవ ఏకరసమ్. ౨౦

ద్వారా అంతకాలమున వశీకృతాత్ములై నిన్ను పొందినవారు మరల కృతాంతముఖమున అనగా సంసారమున బడరు. ౧౯

సర్వోపాదానకారణత్వముతో నీచే స్వయముగా నిర్మింపబడిన విచిత్రములైన దేహములయందు అంతరాత్మరూపమున ప్రవేశించి యున్నవాడవువలె వర్తిలుచు నీవు తరతమభావముతో అగ్నిహోత్రుడువలె, స్వకృతములైన యోనుల ననుకరించి ప్రకాశించుచు నుందువు. వస్తుతః అగ్నిహోత్రునకు ఎక్కువ తక్కువలు లేకున్నను, తాను నిలుచు తృణకాష్ఠాదుల పరిమాణ బలాదికములనుబట్టి యెక్కువతక్కులతో భాసించునట్లును, తన ప్రకాశమున వస్తుతః యెక్కువతక్కువలు లేనివాడే యయ్యు సూర్యుడు మేఘావరణము గల వర్షాకాలమున నికృష్టప్రకాశుడుగా, మేఘావరణరహితమైన శరత్కాలమున ప్రకృష్టప్రకాశుడుగా, గ్రీష్మమున మహోత్కృష్టప్రకాశుడుగా, ప్రకాశించుచు నుండునట్లు, నీవును తరతమభావములు లేనివాడవే అయ్యు, నీవు రచించిన ఆయా యోనులయందు గల జ్ఞానమునందలి న్యూనాధిక్యముల ననుసరించి, అట్లే ప్రకాశించుచుందువు. అయినను, ఈ యోను లుపసంహృతము లైనను, సమము అనగా ఏకరూపము, ఏకరసము అనగా అవిచ్ఛిన్నానందము నగు నీ స్వరూపము ఉపసంహృతము కానేరదు. అట్టి నీ శాశ్వత పరమ ధామమును నిర్మలమతు లగు పురుషులు వివిధములైన

స్వకృతపురే ష్వమీ ష్వబహిరంతరసంవరణం
తవ పురుషం వదం త్యఖిలశక్తిధృతో౽ంశకృతమ్,
ఇతి నృగతిం వివిచ్య కవయో నిగమావపనం
భవత ఉపాసతే౽ంఘ్రి మభవం భువి విశ్వసితాః. ౨౧

దురధిగమాత్మతత్త్వనిగమాయ తవా త్తతనో
శ్చరితమహామృతాబ్ధి పరివర్త పరిశ్రమణాః,
న పరిలషంతి కేచి దపవర్గ మపీశ్వర! తే
చరణసరోజహంసకులసంగవిసృష్టగృహాః. ౨౨

త్వద్గుణములనే కీర్తించు స్తుతులతో, నిన్నే సేవించి, యుపాసించి, నిన్నే పొందుదురు. ౨౦

నీచే రచింపబడి నీకు నివాసభూతము లైన యీ దేవమనుష్యాది శరీరములయందు భోక్తయై యున్నట్టియు, లోపల వెలుపల అను భేదము లేక యెల్లెడ వ్యాపించి యుండునట్టియు, పురుషుని, అఖిలశక్తిధరుడవై పూర్ణుడవైన నీ అంశకృతునిగా వేదాంతవాక్యములు బోధించుచున్నవి. ఇట్లు జీవగతి యిట్టిదనియు, భగవద్భజనమువినా యిది తెలియబడ నేరదనియు, విచారించి, నిశ్చయించి, వివేకవంతు లగువారు వేదములకు స్థానమై, జ్ఞానమున కుత్పాదకమై, సర్వకర్మార్పణావిషయమై, సంసారబంధమును వదలించు నీపాదమును తప్పక మోక్షమును గలిగింపగల దను నమ్మికతో జితశ్వాసులై జితేంద్రియులై సేవించుచున్నారు. ౨౧

ఎంత కష్టపడినను ఎట్లును దెలిసికొన శక్యముగాని యాత్మతత్త్వమును ప్రకాశింపఁజేయుటకు రామకృష్ణాదిరూపముల నొందిన నీ పవిత్రచరిత్ర మను అమృతసింధువునందు మునిగి ఆధ్యాత్మి

త్వదనుపథం కులాయ మిద మాత్మసుహృత్ప్రియవ
చ్చరతి తథోన్ముఖే త్వయి హితే ప్రియ ఆత్మని చ,
న బత రమం త్యహో అసదుపాసనయాత్మహనో
యదనుశయా భ్రమం త్యురుభయే కుశరీరభృతః. ౨3

నిభృతమరున్మనోఽక్షదృఢయోగయుజో హృది య
న్మునయ ఉపాసతే తదరయోఽపి యయుః స్మరణాత్,

కాది తాపములను బోగొట్టుకొని, కొందఱు, నీ చరణ సరోజముల నాశ్రయించిన పరమ భాగవత హంస కులములతోడి సంగముచేత దేహ గేహాద్యనురాగములు తొలగిపోయినవారై తాము అపవర్గమును సైత మభిలషింపరు. ౨౨

నశించి మట్టిలో గలిసిపోవు నీ నరశరీరము త్వదారాధన ప్రవణమై, నిన్ననువర్తించున దవునదేని, ఆనందమయు డగు నాత్మతో, మిత్రునితో, ప్రియునితో సమాన మైన దగును. కాని, శబ్దాదివిషయసేవనముతో ఆత్మఘాతు లగువారు గుణ భూయిష్ఠమై త్వదారాధన యోగ్య మైన యీ శరీరమును పొందియు, ఆనందమయుడవును, హితుడవును, ప్రియుడవు నై యేమాత్ర మానుకూల్యము కనబడినను ప్రసాదాభిముఖుడ వగుట కుద్యుక్తుడవై యుండు నీయందు రమింపరు. అట్టివారిని గుఱించి విచారపడవలసి యున్నది. పాపము! వారు ప్రారబ్ధవశమున కుత్సితము లైన దేహములను పొందుచు, అత్యంత భయావహమైన సంసారమున బడి భ్రమించుచుందురు. ౨3

ప్రాణములను, మనస్సును, ఇంద్రియములను, నిరోధించి, దృఢమైన యోగము నవలంబించి, సమాధినిష్ఠులగు మునులు

స్త్రియ ఉరగేంద్రభోగభుజదండవిషక్తధియో
వయ మపి తే సమాః సమదృశోఽంఘ్రిసరోజసుధాః. ౨౩

క ఇహ ను వేద బతావరజన్మలయోఽగ్రసరం
యత ఉదగా దృషి ర్య మను దేవగణా ఉభయే,
తర్హి న స న్న చాస దుభయం న చ కాలజవః
కి మపి న తత్ర శాస్త్ర మపకృష్య శయీత యదా. ౨౪

తమహృదయమున నుపాసించు నీతత్త్వమునే శత్రువులును ప్రీతి లేకయే ద్వేషమున స్మరించినంతమాత్రమున నిన్నే పొందిరి. పరిచ్ఛిన్నదృష్టులగు స్త్రీలునైతము కామమున ఆదిశేషునిశరీరము వంటి దీర్ఘభుజదండములు గల నీయందు సర్వాత్మనా తగిలిన మనస్సు గలవారై, నిన్నే పొందిరి. శ్రుత్యభిమాని దేవతల మగు మేమునైతము నీపదారవిందముల యమృతమే భోగ్యముగా గలిగి అనగా నీ చరణసరోజమునే ప్రకాశింపజేయుచు సర్వాత్మనా నిన్నే పొందుచున్నాము. అనగా అట్టిమునులును, అట్టిశత్రువులును, అట్టిస్త్రీలును, మేమును, ఒకేకోటికి జేరినవార మగుచున్నారము. ౨౩

ఈజగమున అర్వాచీనములైన జన్మనాశములు గల యే పురుషుడు పూర్వమే సిద్ధుడవై యున్న నిన్ను దెలిసికొనగలడు? నీవు అందఱికంటెను బూర్వికుడవు. ఎందువలన నన— నీవలన ఆదిఋషి యగు బ్రహ్మ యుద్భవించెను. వాని ననుసరించి ఆధ్యాత్మికాధిదైవిక దేవగణములు ఉత్పన్నము లైనవి. ఇంక మిగిలిన మనుష్యాదు లందఱు వారికంటె అర్వాచీనులు గదా? అట్టిమనుజులు సనాతనతముడ వగు నిన్ను దెలిసికొన నేర రన

జని మసత స్సతో మృతి ముతాత్మని యే చ భిదాం
విపణమృతం స్మరం త్త్యుపదిశంతి త ఆరుపితైః,

నాశ్చర్య మేమి? నీవు సర్వమును లయింపజేసి శయనించినపుడు జీవులకు జ్ఞానసాధనమే లేకుండ పోయినది. ఎందువలన నన— అపుడు స్థూలమగు నాకాశాదికము గాని, సూక్ష్మ మగు మహ దాదికము గాని, సదసత్తు లగు నా శక్తివలన నారబ్ధమైన శరీరము గాని, తన్నిమిత్తభూత మైన కాలవైషమ్యము గాని, లేకుండ పోయినది. అట్టిచో, అప్పు డచట ఇంద్రియప్రాణాదికము కూడ లేనిదై, జ్ఞాపక మగు శాస్త్రముకూడ లేనిదే యగుచున్నది. అందువలన అర్వాక్సృష్టిగతులై దేహాద్యుపాధులు గలిగి, కాలవశమున మలినసత్త్వు లగు నరులకు నిన్నెఱిగికొను సామర్థ్యమే లేని దగుచున్నది. అందువలన త్వదేకశరణత్వముతో శ్రవణ కీర్తనాదిభక్తియే సుకరము సుమా! ౨౫

ఉపదేష్టలగువారు సైతము భ్రమబాహుళ్యమున మునిగి తికమకపడుచుండుటవలన ఉపదేశరూపమున నేని జ్ఞానము లభించుట దుర్ఘట మగుచున్నది. ఎందువలన నన — అసత్తగు జగత్తునకు ఉత్పత్తిని వైశేషికాదులు చెప్పుచున్నారు. సత్తగు బ్రహ్మ తత్త్వమునకే ఉత్పత్తిని పాతంజలాదులు చెప్పుచున్నారు. ఏకవింశతి ప్రకారమైన దుఃఖపు నాశమే మోక్ష మని నైయాయికులు చెప్పుచున్నారు. ఆత్మయందు భేదమును సాంఖ్యాదులు తలపోయుచున్నారు. దేవతలకు మనుష్యులకు అన్యోన్యోపకారభావ జనిత మైన వాణిజ్యఫల తుల్య మగు కర్మఫలవ్యవహారము సత్య మని మీమాంసకులు తలంతురు. వా రందఱును ఆరోపితములైన భ్రమములమూలముననే అట్లు చెప్పుచున్నారు

త్రిగుణమయః పురుషోఽయమితి భిదా యదబోధకృతా
త్వయి న తతః పరత్ర స భవే దవబోధరసే. ౨౬

సదివ మన స్త్రివృ త్త్వయి విభా త్యసదా మనుజా
త్సదభిమృశం త్య శేష మిద మాత్మతయాత్మవిదః,
న హి వికృతిం త్యజంతి కనకస్య తదాత్మతయా
స్వకృత మనుప్రవిష్ట మిద మాత్మతయావసితమ్. ౨౭

గాని, తత్త్వదృష్టిచే మాత్రము కాదు. పురుషుడు త్రిగుణమయు డగుట నీ భేదబుద్ధి యంతయు అజ్ఞానమున గావింపబడినదే కాని వేఱొండు కాదు. తదబోధవిలక్షణుడవును అసంగుడవును అవబోధరసుడవును అనగా జ్ఞానఘనుడవును అగు నీవిషయమున నీయజ్ఞానము, భేదభావములు పొసగనేరవు. ౨౬

మనుష్యులు మొదలుగ నెల్లదేహధారులవఱకు మనోమాత్ర విలసితమై త్రిగుణాత్మకమైన యీ ప్రపంచజాతము అసత్తయ్యు త్వదధిష్ఠానసత్తచే సత్తువలె ప్రతీయమాన మగుచున్నది. ఆత్మవేత్త లగువారుమాత్రము భోక్తృభోగ్యాత్మక మైన యీ సమస్తవిశ్వమును ఆత్మస్వరూపముగానే తెలిసికొనుచున్నారు. ఆత్మకార్యమగు నీ ప్రపంచజాతము ఆత్మస్వరూపముననే ప్రతీయమాన మగుచున్నది. దేనివలన ఏది పుట్టునో అది దాని రూపముననే ప్రతీయమాన మగుట లోకాచారముగదా? బంగారమువలన సిద్ధ మయిన కటకమకుటాదికములు బంగారువికారమును బాయక తదాత్మములే యగుట కారణభూతకనకమయములుగానే గోచరించుచున్నవి. అట్లే పరమాత్మచే సృజింపబడిన యీజగము తదనుప్రవిష్టమై యున్నదగుటచేత కారణ మగు పరమాత్మస్వరూపముగానే నిశ్చిత మగుచున్నది. ౨౭

తవ పరి యే చరం త్యఖిలస త్త్వనికేతతయా
త ఉత పదాక్రమం త్యవిగణయ్య శిరో నిరృతేః,
పరివయసే పశూ నివ గిరా విబుధా నపి తాం
స్త్వయి కృతసౌహృదాః ఖలు పునంతి న యే విముఖాః. ౨౭

సర్వభూతావాసకునిగా నెఱిగికొని ని న్నెవరు సేవింతురో వారు మృత్యువును లెక్కింపక అనాదరించి దానితలపై నడుగిడి తరింతురు. సర్వాత్మ యగు బ్రహ్మ నుపాసింపక విముఖులై యభక్తు లగువారలను స్వయముగా వారు విద్వాంసులే యై యున్నను, అట్టివారిని శాస్త్రాత్మక మైన సమ్యగుపదేశమున బోధించి, ముకు్రాడు పోసి బాగుగా శిక్షించి, మదమున వశముగాని పోట్లగొడ్లనువలె బంధించి సన్మార్గమునకు దెత్తువు. ఎందువలన నన — నీయందు సౌహృదము అనగా ప్రేమరూప మగు భక్తిని గావించువారు తమ్మును ఇతరులను బవిత్రీకరింప నేర్తురు. తదితరు లగువారు మాత్ర మట్లు గావింప నేరరు. కావున నీయందు భక్తియు నత్యంతము ఆవశ్యకమే యగుచున్నది. భగవత్పరిచర్యచే చిత్తమాలిన్య ముడిగి భగవత్ప్రసాదమున నపరోక్షజ్ఞానము గలిగి, తద్ద్వారా మోక్షము హస్తామలకమువలె అప్రయత్నముగానే సిద్ధింపగలదు. భగవత్పరిచర్యా విముఖు లగువారలకు అట్టి దెన్నటికిని గలుగనేరదు. ఘోర తపములను దపించినను, భృగుపాతముల నొనరించినను, తీర్థముల సంచరించినను, ఆగమములను బఠించినను, యాగముల గావించినను, యోగముల నభ్యసించినను, శ్రీహరి నాశ్రయింపక మృత్యువును దరించుట దుర్ఘటము. ౨౭

త్వ మకరణః స్వరా డఖిలకారకశక్తిధర
స్తవ బలి ముద్వహంతి సమదః త్యజయా నిమిషాః,
వర్షభుజోఽఖిలక్షితిపతే రివ విశ్వసృజో
విదధతి యత్ర యే త్వధికృతా భవత శ్చకితాః ౨౯

స్థిరచరజాతయః స్యు రజయోద్ధనిమిత్తయుజో
విహార ఉదీక్షయా యది పరస్య విముక్తతతః,

నీవు ఇంద్రియరహితుడవు. అఖిలప్రాణుల యింద్రియములను వానిశక్తులను ధరించువాడవు, ప్రవర్తింపజేయువాడవు. స్వరాట్టువు. సర్వసంసేవ్యుడవు. కావున, ఇంద్రాదులును తత్పూజ్యులగు బ్రహ్మాదులును, సస్త్రీకముగా కింకరులు ప్రభువునువలె నిన్ను సేవించుచున్నారు. మఱియు అవిద్యావృతులై వారు మనుష్యులచే నొసగబడిన హవ్యకవ్యాదిలక్షణ మగు బలిని భక్షించుచు, నీవలన భయపడినవారై స్వస్వాధికారములయందు నిలిచి తమతమకర్మములను దీర్చుచున్నారు. ఎట్లన— యావద్భూమండలాధిపతియగువాని యాజ్ఞకు లోబడియుండి ఖండమండలాధిపతులు స్వమండలములోని ప్రజలసేవలను గొనుచు నాయాభోగములను భోగించుచు మవిధులను దీర్చుచునుందురుగదా! అట్లే వారును జుమా! ౨౯

ఓనిత్యముక్తుడా! మాయకంటె బరుడవును అసంగుడవునగు నీయీక్షణమువలన నీమాయ విహారమునకు గడంగినంతన స్థిరచరజాతులగు జీవులు, నీఈహాచేతనే ఆవిర్భవించిన నిమిత్తములు అనగా కర్మములతోడను, తద్వ్యక్తములగు లింగశరీరములతోడను గూడినవై యుద్భవించుచున్నవి. అనగా త్వదీక్షణవశమున క్షోభ నొందిన మాయవలన బొసగిన కర్మాదికము

నహి పరమస్య కశ్చి దపరో న పరశ్చ భవే
ద్వియత ఇవాపపస్య తవ శూన్యతులాం దధతః. ౩౦

అపరిమితా ధ్రువా స్తనుభృతో యది సర్వగతా
స్త ర్హి న శాస్యతేతి నియమో ధ్రువ! నేతరథా,

లతో జీవజాలములు పొడముచున్నవి. నీవు పరమకారుణికుడవు. ఆకాశమువలె సముడవు. కావున శూన్యముతోడి సామ్యమును బొందుచున్న నీకు స్వీయుడు కాని, స్వీయుడు కానివాడుకాని, యెవ్వడును లేడు. నీ కెట్టి సంగములును దోషములును లేవు. అగ్నినుండి విస్ఫులింగములు పుట్టి ప్రసరించునట్లు నీవలననే సర్వప్రాణులు సర్వలోకములు సర్వదేవతలు సర్వభూతములు బొడమి సంసరించుచున్నవి. ౩౦

ఓ శాశ్వతుడా! జీవులు వస్తుతః అనంతులును నిత్యులును సర్వగతులును అగుదురేని, అపుడు జీవులు పరమేశ్వరుడు నందఱు సములే యగుదురుగావున, ఆజీవులు ఒకజీవునిచేగాని, లేక పరమాత్మచేగాని, శాసింపబడుట యనునది పొసగనేరదు కావున, నీచే నియమింపబడుటయు ఘటిల్లనేరదు. కాని, యది యట్లు గాదు. ఎందువలన — నన యద్వికారమై యేది దేనివలన పుట్టునో, దానికి మూలకారణ మగుటచే నది నియంత యగును. వస్తుతః జీవులకు జన్మ లేదు. ఉపాధివలన అవి జన్మము నొంది నట్లు భాసించుచున్నవి. సర్వకారణ మగు బ్రహ్మమే జీవకళతో నీసమస్తములోపల బ్రవేశించి యనుస్యూతమై నియమించుచున్నది. కావున, ఎల్లజీవులును కారణ మగు నీశ్వరుని నియామకమున బడిపోవుచున్నవి గదా! అని యీ విషయమును బాగుగా

అజని చ యన్మయం త దవిముచ్య నియంతృ భవే
త్సమ మనుజానతాం య దమతం మతిదుష్టతయా. 3౧

న ఘటత ఉద్భవః ప్రకృతిపూరుషయో రజయో
రుభయయుజా భవం త్యసుభృతో జలబుద్బుదవత్,
త్వయి త ఇమే తతో వివిధనామగుణైః పరమే
సరిత ఇవార్ణవే మధుని లిల్యు రశేషరసాః. 3౨

దెలియనివారే పూర్వోక్తవాదమును బలుకుచున్నారు. మాకు బాగుగా దెలియు నని తలచి పలుకువారు నిజముగా దెలియని వారే అని చెప్పవలెను. ఎందువలన నన వారికి దెలసినది దోష భూయిష్ఠమై యుండుటవలన నది తెలియనిదే యగుచున్నది. కావున నీవలన బొడమె నెల్ల జీవులకును కారణ మగు నీవే నియంత వగుచున్నా వని యనుట నిశ్చయము. 3౧

అజము లగు ప్రకృతిపురుషులకు జన్మ ఘటిల్లదు. జల వాయువుల సంయోగమువలన నీటి బుడగలు పుట్టునట్లు ఆ ప్రకృతిపురుషుల రెంటి సంయోగమువలన ప్రాణులు పుట్టు చున్నవి. కేవలము జలమువలనగాని, కేవలము వాయువువలన గాని, జలబుద్బుదములు పుట్టక, రెంటిమేళనమువలన బొడ మును. అట్లే కేవలము ప్రకృతివలనగాని, కేవలము పురుషుని వలనగాని ప్రాణులు పుట్టక తదుభయసంయోగమువలన నవి పుట్టుచున్నవి. కావున బుద్బుదములకు వాయువు నిమిత్తము, జలము ఉపాదానము నయినట్లు, దేహధారులకు ప్రకృతి నిమి త్తము, పురుషుడు ఉపాదానము నగుచున్నారు. అట్లు ప్రకృతి పురుషసంయోగవశమున నుపాధి గొని పొడమిన జీవులు, వాస్త

నృషు తవ మాయయా భ్రమ మమీ ష్వవగత్య భృశం
త్వయి సుధియోఽభవే దధతి భావ మనుప్రభవమ్,
కథ మనువర్తతాం భవభయం తవ యద్భ్రుకుటిః
సృజతి ముహు స్త్రినేమి రభవచ్ఛరణేషు భయమ్. 33

వముగ దనకు జన్మ లేనిదే యగుటవలన లయకాలమునందు వివిధకారణకార్యోపాధులతోఁగూడ కారణాత్మక మగు నీయందు లయము నొంది పోవుచున్నవి. అన్నినదులు సముద్రమునందు వలెను, అన్ని రసములు అనగా మకరందములు తేనెలోవలెను, ఈజీవు లన్నియు ప్రళయమున దమ నామరూపముల బోనాడి కొని సర్వాత్మనా నీయందే కలిసిపోవుచున్నవి. 3౨

ఇట్లు జీవులు పరమేశ్వరునివలన బుట్టుచుండుటయు తద్వాశమున కర్మముల నాచరించుచుండుటయు మరల కారణమునందు లయము నొందుచుండుటయు మరల బుట్టుచుండుటయు నిట్లు నీమాయచే సంసారచక్రమున బడి భ్రమించుచుండుటను బాగుగా దెలిసికొని వివేకవంతు లగువారు, జన్మజన్మమున తమభావమును భవనివర్తకుడ వైన నీయందే నిలిపికొనుచున్నారు. నిన్నే శరణమని నిన్ననువర్తించి నిన్నే సేవించువారల కెట్లు సంసారభయము కలుగగలదు ? భవచ్ఛరణులు కానివారలయందు మాత్రమే, శీతోష్ణవర్షాత్మకము లగు త్రినేములతో నొప్పి సంవత్సరాత్మకమై నీభ్రూభంగరూప మైన కాలము సంసృతిభయమును గలిగించుచున్నది. 33

అజుడ వగు నో ప్రభూ ! ఇంద్రియములను ప్రాణములను జయించినవారలకుగూడ నిగ్రహింప నలవి గాక అతిచంచల మైన

విజితహృషీకవాయుభి రదాంతమనస్తురగం
య ఇహ యతంతి యంతు మతిలోల ముపాయఖిదః,
వ్యసనశతాన్వితా స్సముపహాయ గురో శ్చరణం
వణిజ ఇవావిశం త్యకృతకర్ణధరా జలధౌ. ౩౪

స్వజన సుతాత్మదార ధన ధామ ధరాసురథై
స్త్వయి సతి కిం నృణాం శ్రయత ఆత్మని సర్వరసే?
ఇతి స దజానతాం మిధునతో రతయే చరతాం
సుఖయతి కోన్విహ స్వవిహతే స్వనిరస్తభగే? ౩౫

మన స్సనెడు గుఱ్ఱమును, గురుచరణోపాసనమును వినా మఱి యితర ఉపాయములచే నియమింప బ్రయత్నించుచు మిక్కిలి కష్టపడువారు అందులకు నేరక, నావికునిసాయము లేని వర్తకులు సముద్రమునవలె, అపారమైన యీ సంసారసాగరమున బడి మునుగుచు తేలుచు, నానాదుఃఖముల ననుభవింపవలసినవా రగుదురు. ౩౪

నిఖిలాత్మకుడవును నిరతిశయానందస్వరూపుడవును నగు నిన్నాశ్రయించునరులకు స్వజనములతోగాని, సుతులతోగాని, దేహముతోగాని, భార్యతోగాని, ధనముతోగాని, గేహముతో గాని, భూమితోగాని, ప్రాణములతోగాని, తత్సంబద్ధసుఖము లతోగాని, తదాసక్తులతోగాని, ఏమి ప్రయోజనము? అని యిట్లు పరమార్థసుఖము నెఱుగనేరక, మిధునధర్మములతో మాయాసుఖము నాశించి వర్తించు పురుషులను, స్వయముగానే నశ్వరమును, స్వయముగానే గతసారమును అగు నీ సంసారము నందు ఏయర్థము సుఖపెట్టగలదు? ౩౫

భువి పురుపుణ్యతీర్థసదనా న్యృషయో విమదా
స్త ఉత భవత్పదాంబుజహృదోఘభిదంఘ్రిజలాః,
దధతి సకృ న్మన స్త్వయి య ఆత్మని నిత్యసుఖే
న పున రుపాసతే పురుషసారహరావసథాన్. ౩౬

సత ఇద ముత్థితం స దితి చే న్నను తర్క-హతం
వ్యభిచరతి క్వచ క్వచ మృషా న తధోభయయుక్,

అట్లు గురూపసదనమున తత్త్వము నెఱిగికొని నిరహం కారు లైన ఋషులు, నీపదాంబుజమును తమ హృదయమున నిడుకొని యున్నవా రగుటచే స్వయముగా తాము తమపాద జలములతో అశేషపాపములను దొలగించివేయ గలిగినవారే అయ్యును, భూమిలో గల యెల్ల పుణ్యతీర్థములను పుణ్యక్షేత్ర ములను సేవింతురు. లేదా, భగవత్పూజనలక్షణమైన మహాపుణ్య మున నిండి తీర్థీభూతు లగు మహాత్ముల యాశ్రమములను సేవింతురు. అంతియగాని, వివేకము స్థైర్యము ధైర్యము క్షమ శాంతి మున్నగు పురుషసారమును హరించివేయు గృహముల నాశ్రయింపరు. నిత్యసుఖస్వరూపుడ వగు నీయందు ఒక్క- మారైనను మనస్సును గాఢముగా నిలుపువారు సయితము కుత్సితము లగు గృహాదులయం దాసక్తులు కా రన, నింక నట్టి వారివిషయము నేమని యనవలెను ? ౩౬

కనకమువలన బుట్టిన కుండలాదికము కనకాత్మకమే అయి నట్లు, దేనివలన ఏది పుట్టునో అది తదాత్మకమే యగును గావున, సత్తువలన బుట్టిన యీ విశ్వము సత్తే యగును, అని యన్నచో, నది యుక్తికి సరిపడుటలేదు. తద్వ్యతిరిక్తముగా గోచరించుచున్నది. ఎందువలన నన — వృక్షమునుండి ఆకు

వ్యవహృతయే వికల్ప ఇషితోఽంధపరంపరయా
భ్రమయతి భారతీ త ఉరువృత్తిభి రుక్థజడాన్. ౩౭

రాలుచున్నది, అని యనినప్పుడు అపాదాన మగు వృక్షము, కార్య మగు ఆకు, భిన్నము లయినట్లే, అపాదాన మగు సత్తు, కార్య మగు ప్రపంచము, భిన్నము లగుచున్నవి. కావున, ఆ రెంటికిని భేదప్రతీతి స్వతః సిద్ధ మగుచున్నది. అంతియగాక, కొన్నికొన్నితావుల కార్యము కారణమువంటిదే యను నియమము, సమన్వయింపక వ్యభిచరించుచున్నది. తండ్రివలన బుట్టిన వాడే యైనను కుమారునకును తండ్రికిని భేదమే సిద్ధ మగుచున్నదిగాని, అభేదము సిద్ధ మగుటలేదుగదా? అట్లే ముద్గర ఘటప్రధ్వంసాదికములయందును పూర్వోక్తనియమము వ్యభిచరించుచున్నది. అంతియగాక, కొన్నితావుల నది మృష అనగా మిథ్యయు నగుచున్నది. ఎట్లన—గుణము అనగా త్రాడువలన గలిగిన సర్పము మిథ్యయే యగుచున్నది గాని, త్రాడు అగుట లేదు. సర్పమునకు కేవలగుణమే ఉపాదానము కాదు; అవిద్యాయుక్త మగు గుణ ముపాదాన మగుచున్నది, అట్లే యిందును నని యన్నను, ఇది అవిద్యాగుణయుక్తము సయితము అగుటలేదు. సర్పమునకు అవిద్యాయుక్తగుణము ఉపాదాన మయినట్లు, ప్రపంచమునకు అవిద్యాయుక్తమగు సత్తు ఉపాదాన మగునెడల, అట్టిదానికి వస్తుత్వమే ఘటిల్లనేరదు. పామువలెనే అవశ్యము మిథ్యయే యగును. కావున, ప్రపంచము అవశ్యము సత్తువంటిది గాక, మిథ్యయే యగుచున్నది. అర్థక్రియాకారి యగుటవలన ప్రపంచము సత్తే యగు నని యన్నను నదియు జెల్లదు. ఎందు వలన నన — శుక్తియందు జూపట్టిన రజతమువలె ఈప్రపంచము

న యదిద మగ్ర ఆస న భవిష్య దతో నిధనా
దనుమిత మంతరా త్వయి విభాతి మృషైకరసే,

అర్థక్రియాకారియు గానేరదు. అట్లయిన, వ్యవహారమున నిది యంతయు జూపట్టుచున్నదిగదా? అట్లవుటజేసి యిది సత్తే యగు ననియు ననరాదు. ఎందువలన నన,— ఇది యంతయు భ్రమ మాత్రమే. అంధపరంపరగా వ్యవహారమున కీ వికల్పము అనగా భ్రమము వచ్చుచున్నది. అది సమ్మతమే. కూటకార్షాపణాదిక ముతో గొన్నియెడల వ్యవహారము గనిపించుచున్నదిగదా! అట్లయిన, నొకచో నున్నదానిని మఱొకచో నారోపించి భ్రమ నొందవచ్చును. అత్యంతము లేనపుడు ఇంక నెట్లు ప్రపంచ భ్రమము కలుగగలదు అనియు నా శంకింప రాదు. ఎందువలన నన— లేని యాకాశమునందు బాలురు తలమలినత్వాదికము నారోపించుచున్నారుగదా! అట్టిదియే ప్రపంచభ్రమసైతము వని యెఱుగవలెను. అట్లు నిశ్చితమే అయినను, పరమైశ్వర్యసమే తుడ వగు నో భగవానుడా! నీ వేదవాక్కు గౌణలక్షణాదివృత్తు లతో కర్మశ్రద్ధాభరాక్రాంతమందమతు లగువారిని ఊరక మోహమున ముంచి వేయుచున్నది. పాపము! వారు "శ్రు. అక్షయ్యగ్ం హ వై చాతుర్మాస్య......" ఇత్యాది శ్రుతి వాక్యములు లక్షణయా కర్మఫలమునకు ప్రాశస్త్యమాత్రమునే బోధించుచుండ, పొరపడి, కర్మఫలమునకు అవి నిత్యత్వమును బోధించుచున్న వని భ్రమించి తలంచుచున్నారు. ఆశ్చర్యము! ౩౭

ఇట్లు ప్రపంచము సత్తగు నని యనుటకు ప్రమాణము లభింపకపోవుటయేగాక, అది అసత్తగు నని యనుటకు 'శ్రు. యతో వా ఇమాని భూతాని జాయంతే......' 'శ్రు.

అత ఉపమిమాయతే ద్రవిణజాతివికల్పపథై
ర్వితథమనోవిలాస మృత మి త్యవయం త్యబుధాః. ౩౭

స దేవ సోమ్యేద మగ్ర ఆసీత్. ఆత్మా వా ఇద మేక ఏవాగ్ర ఆసీత్......' 'శ్రు. నాస దాసీ న్నో స దాసీ త్తదానీమ్...' ఇత్యాది శ్రుతిప్రమాణము లనేకములు లభించుచున్నవి. ఈ విశ్వము సృష్టికి బూర్వము లేదు. ప్రలయానంతరము సయితము కలుగబోదు. కావున సృష్టిప్రలయములకు మధ్యకాలమున మాత్రము కేవలుడవగునీయందు మిథ్యారూపముననేఇదిభాసించు చున్నది, అని నిశ్చయింపబడుచున్నది. అందువలన, ఇది శ్రుతిచేత మృత్తు, బంగారము, ప్రత్తి, ఇనుము, మున్నగు ద్రవ్యమాత్ర ముల వికల్పము లగు ఘటకుండలాదుల ప్రకారములతో సమా నముగా నిరూపింపబడుచున్నది. అనగా కార్యము లగు ఘట కుండలాదులు మొదటను తరువాతను లేవు. ఆద్యంతములయందు లేనివి ఎన్నడును లేనివే యగుట తథ్యము. కాని అవి మధ్యకా లమున మాత్రము, మనచే గల్పింపబడిన నామరూపములతో అట్లు భాసించుచున్నవి. అంతియ. కాని, త్రికాలములయందును కారణము లగు మృదాదికములు మాత్రము సత్యములై యున్నవి. అట్లే కారణ మగు బ్రహ్మమాత్రమే సత్యము. కార్య మగు ప్రపంచము మాత్రము మిథ్యయే యగుచున్నది. ఇట్లే శ్రుతివాక్యములును జెప్పుచున్నవి. కావున నీ ప్రపంచము సత్తు అని యనుట కెందును ప్రమాణము కానవచ్చుటలేదు. అస త్తని యనుట కెన్నేని ప్రమాణములు దొరకుచున్నవి. కావున నిది యంతయు వితథమనోవిలాసమే యని యనవలెను. ఇట్టి దీనిని సత్య మని తలంచువారు అజ్ఞులే యని యనవలెను. ౩౭

స యదజయా త్వజా మనుశయీత గుణాంశ్చ జుషన్
భజతి సరూపతాం తదను మృత్యు మపేతభగః,
త్వముత జహాసి తా మహి రివ త్వచ మాత్తభగో
మహసి మహీయసేఽష్టగుణితేఽపరిమేయభగః. ౩౮

అట్లు ప్రపంచమే పూర్తిగా లేనిది యయిన, అసత్తగు దానితో నిక చైతన్యసంబంధగంధముకూడ లేకుండపోవలయును గదా ? అట్టియెడ సంసారములోబడి చిక్కుపడుట కీ జీవు డేమి పాపము జేసికొనినాడు ? నిత్యముక్తుడై యసంగుడై కేవలుడై యుండుటకు ఈశ్వరు డేమి సుకృత మొనరించికొనినాడు ? అప్పుడు కర్మకాండమున కేది విషయము ? జీవేశ్వరవిశేష మేమి ? యన నిట్లు సమాధానముగా నెఱిగికొనవలెను అని శ్రుతులు పలుకుచున్నవి— జీవుడు మాయను అనగా అవిద్యను ఆశ్రయించుటచేత, దేహేంద్రియాదులను సేవించుచు, అవే తానుగా నధ్యాసను పొంది, తదనంతరము, సరూపత్వమును పొందుచు అనగా దేహాభిమాని యగుచు తద్ద్వారా, ఆనందాది గుణములు మఱుగుపడిపోయి, జన్మమరణాదిరూప మగు సంసారమున బడిపోవుచున్నాడు. కర్మకాండ తద్విషయమే. నీవు మాత్రము, పాము కుబుసమునువలె, ఆ మాయను విడిచివైచి సంబంధరహితుడవై వెలుగుచున్నావు. అనగా స్వగతమే యైనను కుబుసమును పాము తన కది గుణముగా తలపోయనట్లు, నీవు నీయందే యున్నను మాయను, నిరతిశయాహ్లాదిషంవిత్కామధేను బృందపతి నగు నా కీ మాయతో నేమి పని యని దానిని ఉపే క్షించివేయుచున్నావు. అందువలననే నిత్యప్రాప్తైశ్వర్యాఢ్యుడవై అణిమ,

యది న సముద్ధరంతి యతయో హృది కామజటా
దురధిగమోఽసతాం హృది గతోఽస్మృతకంఠమణిః,
అసుతృపయోగినా ముభయతోఽప్యసుఖం భగవ
న్ననపగతాంతకా దనధిరూఢపదా ద్భవతః. ౪౦

త్వదవగమీ న వేత్తి భవదుత్థశుభాశుభయో
ర్గుణవిగుణాన్వయాం స్తర్హి న దేహభృతాం చ గిరః,
అనుయుగ మన్వహం స గుణగీతపరంపరయా
శ్రవణభృతో యత స్త్వ మపవర్గగతి ర్మనుజైః. ౪౧

మాద్యష్టవిభూతిమహిత మైన మహాధామమున వెలుగొందుచు
నున్నాడవు. ౩౯

ఓ భగవానుడా! యతు లగు మునులు మనఃప్రణిధాన
పరాయణులై సమాధి నవలంబించుచునే యున్నను, హృదయ
మున గల కామజటలను అనగా పెనవేసికొని యున్న కామ
వాసనలను బెఱికివేసికొనరేని, వారు వ్యర్థులే యగుదురు. అట్టి
మందులకు హృదయస్థితుడవే యై యున్నను, నీవు, కంఠమునందే
యుండియు మఱపున దగిలిన కంఠమణివలె, ఎఱుక కందవు. ఓ
పరమేశ్వరుడా! ప్రాణేంద్రియతర్పణపరాయణు లగు నట్టివారికి,
ఇందును అందును దుఃఖమే కలుగుట తథ్యము. ఈలోకమునందు
మఱలిపోని మృత్యువువలనను, పరలోకమునందు, నీపదమును
పొందనేరనందువలను, దుఃఖమే కలుగును. ౪౦

షడ్గుణైశ్వర్యయుక్తుడ వగు నో పరమపురుషా! భవ
ద్విషయిక మైన జ్ఞానము కలవాడు, కర్మఫలదాతవును ఈశ్వరు
డవు నగు నీవలన నావిర్భవించిన శుభాశుభకర్మములకు ఫల

ద్వ్యపతయ ఏవ తేన యయు రంత మనంతతయా
త్వ మపి యదంతరాండనిచయా నను సావరణాః,
ఖ ఇవ రజాంసి వాంతి వయసా సహ యచ్ఛ్రుతయ
స్త్వయి హి ఫలం త్వతన్నిరసనేన భవన్నిధనాః. ౪౨

భూతములైన సుఖదుఃఖసంబంధములను, అపుడు దేహాభిమాను లకు ప్రవృత్తిని గలిగించు విధినిషేధలక్షణము లైన వాక్యము లను మనసున దగులనీయడు. ఎందువలన నన — యుగయుగ మున ననుస్యూతముగా వచ్చు సత్సంప్రదాయము ననుసరించి అనుదినము నిన్ను హృదయమున నిలిపికొని, నీమహిమములను వినుచు నుండు మనుజులకు నీవు అపవర్గప్రదుడవుగా నున్నావు. కావున సంపూర్ణముగ దత్త్వము నెఱిగికొనిన వారలకు కర్మాధి కారశంకయు లేదు. అనవరతము అనన్యగతితో త్వత్కథాశ్రవ ణాదినిష్ఠు లగువారలకు విధినిషేధములును లేవు. అట్లుగాక కపట యోగులై యింద్రియలాలసులై యుండువారలకు మాత్రము ఉభయతః దుఃఖమే కలుగక మానదు. ౪౧

ఓ పరమేశ్వరుడా! స్వర్గాదిలోకపతు లగు బ్రహ్మాదులును నీమహిమమునకు అంతు దెలియ నేరకున్నారు. ఎందువలన నన— అంతముఁగలిగిన వస్తు వేయదియు నీవు గావు. నీవు నిరవధికుడవును, నిరంతుడవును. బ్రహ్మాదులే గాదు; అనంతుడ వగుట వలన నీవును నీయంతు నెఱుగకున్నావు. అహో! ఆశ్చ ర్యము! నీయంతరమున ఉత్తరోత్తర దశగుణ సప్తావరణ యుక్తము లగు బ్రహ్మాండసమూహములు ఎన్నియో లెక్కకు మిగిలి, ఆకాశమునందు రజఃకణములువలె, కాలచక్రమున పర్యాయమున గాక, ఒకేమాఱు పరిభ్రమించుచు నున్నవి. నీ విట్టి

శ్రీ భగవానువాచ

ఇ త్యేతద్ బ్రహ్మణః పుత్రా ఆశ్రు త్యాత్మానుశాసనమ్,
సనందన మథార్చు స్సిద్ధా జ్ఞాత్వాత్మనో గతిమ్. ౪౩

ఇ త్యశేషసమామ్నాయపురాణోపనిషద్రసః,
సముద్ధృతః పూర్వజై స్తై ర్వ్యోమయానై ర్మహాత్మభిః. ౪౪

త్వం చైతద్ బ్రహ్మదాయాద! శ్రద్ధయాత్మానుశాసనమ్,
ధారయం శ్చర గాం కామం కామానాం నిధనం నృణామ్. ౪౫

యపార మహామహిముడవు గావుననే, శ్రుతులు, విదితావిదితుడ వగు నిన్ను సాక్షాత్తు వచింపనేరక, అతన్నిరసనమున దాత్పర్యవృత్తితో నీయందు బర్యవసించుచున్నవి. అని శ్రుతులు శయనించి యున్న పరమపురుషుని బోధించెను. ౪౨

శ్రీకృష్ణ భగవానుడు చెప్పెను

ఇట్లు శ్రుతిగీత రూపమున సనందనుడు చెప్పిన ఆత్మానుశాసనరూప మగు సమాధానమును విని, బ్రహ్మమానసపుత్త్రులగు సనకాదులు, మరీచి మొదలుగాగల సిద్ధులును, పరమాత్మ యాథాత్మ్యమును దెలిసికొని, సనందుని బూజించిరి. ౪౩

ఇట్లు పూర్వులకంటె పూర్వతరులు, ఆకాశసంచారులు, మహాత్ములు నగు సనందనాది మహర్షులచేత, అన్ని వేదములయు, పురాణములయు, ఉపనిషత్తులయు, రసము ఈప్రకారమున ఉద్ధరింపబడెను. ౪౪

కావున బ్రహ్మతనూభవుడ వగు నో నారదా! మనుజుల కామవాసనల నుపశమింపజేయు నీ యాత్మవిద్యను దృఢముగా ధరించి, యథేచ్ఛముగా లోకములలో సంచరింపుము. ౪౫

శ్రీ శుక ఉవాచ

ఏవం స్వగురుణాదిష్టం గృహీత్వా శ్రద్ధయాత్మవాన్,
పూర్ణః శ్రుతధరో రాజ న్నాహ వీరవ్రతో గురుమ్. ౮౬

శ్రీ నారద ఉవాచ

నమ స్తస్మై భగవతే కృష్ణాయామలకీర్తయే,
యో ధత్తే సర్వభూతానా మభయాయ సతీః కలాః. ౮౭

శ్రీశుకుఁడు చెప్పెను

పరీక్షిద్రాజా! ఇట్లు బదర్యాశ్రమవాసియు స్వగురువు నగు నారాయణమహర్షిచే నుపదేశింపబడిన ఆ యాత్మవిద్యను శ్రద్ధతో గ్రహించి, దానియందు నిరాఘమముగా మనసు నిలిపి, సంశయము లన్నియు దొలఁగుటచే పూర్ణుడై, యథాశ్రుతముగ శ్రుతులను ధరించువాఁడును, జితేంద్రియవ్రతము నవలంబించు నైష్ఠికుడు నగు నారదుడు గురు వగు నారాయణుని గుఱించి యిట్లనెను. ౮౬

శ్రీనారదు డనెను

సర్వలోకసుఖంకరుడును, నిర్మల మగు కీర్తి కలవాడును, సర్వభూతములకు సంసారభయము తొలగి మోక్షరూప మగు సుఖము కలుగుటకు, నిర్మలము లైన మూర్తులను ధరించి, విద్యోపదేశము లొనరించువాడును, పరబ్రహ్మస్వరూపుడు నగు ఆ నారాయణ భగవానునకు నమస్కారము. ౮౭

శ్రీ శుక ఉవాచ

ఇత్యాద్య మృషి మామంత్ర్య తచ్ఛిష్యాం శ్చామలాత్మనః,
తతోఽగా దాశ్రమం సాక్షా త్పితు ర్ద్వైపాయనస్య మే. ౪౮

సభాజితో భగవతా కృతాసనపరిగ్రహః,
తస్మై త ద్వర్ణయామాస నారాయణముఖా చ్ఛ్రుతమ్. ౪౯

ఇత్యేత ద్వర్ణితం రాజన్ ! య న్నః ప్రశ్నః కృత స్త్వయా,
యథా బ్రహ్మ ణ్యనిర్దేశ్యే నిర్గుణేఽపి మన శ్చరేత్. ౫౦

శ్రీ శుకుడు చెప్పెను

ఇట్లాదిఋషి యగు నారాయణుని, అమలాత్ము లగు తచ్ఛిష్యులను నమస్కరించి, వారలయొద్ద సెలవు గొని, అనంతరమ్ము నారదుడు స్వయముగా మాతండ్రి యగు ద్వైపాయనుని యాశ్రమమున కేతెంచెను. ౪౮

అట్లు వచ్చినంతనే, మాతండ్రి యగు ద్వైపాయనునిచే గౌరవింపబడి, యాయనచే నొసగబడిన యాసనమున గూర్చుండి నారదుడు, నారాయణమహర్షి ముఖమున దాను వినిన దంతయు, మాతండ్రికి వినిపించెను. ౪౯

పరీక్షిన్నరేంద్రా ! ఆ నారదు డపుడు చెప్పినవిధముననే, నే నిపుడు, ఎట్లును నిర్దేశించుటకు వీలుపడనిదియు, నిర్గుణము, నగు పరబ్రహ్మమునందు గుణవృత్తు లైన శ్రుతు లెట్లు పర్యవసించునో, సర్వసంశయములు తొలగి నిశ్చయాత్మక మైన మనస్సు పరబ్రహ్మమునం దెట్లు చరించునో, నీయడిగిన ప్రశ్నమునకు సమాధానముగా వర్ణించితిని. ౫౦

యోఽస్యోత్ప్రేక్షక ఆదిమధ్యనిధనే యోఽవ్యక్తజీవేశ్వరో
య స్సృష్ట్వేద మనుప్రవిశ్య ఋషిణా చక్రే పురః శాస్తి తాః,
యం సంపద్య జహాత్యజా మనుశయీ సుప్తః కులాయం యథా
తం కైవల్యనిరస్తయోని మభయం ధ్యాయే దజస్రం హరిమ్. ౫౧

ఇతి శ్రీమద్భాగవతే దశమస్కంధే
శ్రుతిగీతం నామ సప్తాశీతితమోఽధ్యాయః.

ఈప్రపంచపు సృష్టిస్థితిలయములకు హేతుభూతుడును, అవ్యక్తజీవేశ్వరుడును, ఈప్రపంచమును సృజించి వెనువెంటనే జీవునితోసహా లోపల అనుప్రవేశ మొనరించి పురములను అనగా శరీరములను నిర్మించువాడును, వానిని శాసించువాడును, జీవు డెవని నాశ్రయించి, నిదురించినవాడు నిజశరీరజ్ఞానమునువలె, కార్యకారణరూప మగు నవిద్యను బాయ గలుగుచున్నాడో, అట్టి మోక్షప్రదాతయు, భయనివర్తకుడును, భయమును గూర్చనివాడును, అప్రచ్యుతస్వరూపావస్థానమున మూలకారణ మగు మాయను విమర్చువాడును, నగు హరిని ధ్యానింపవలెను.

ఇది శ్రీమద్భాగవతము దశమస్కంధమున
శ్రుతిగీత మను యెనుబదియేడవ యధ్యాయము.

౨ శ్రీ రా మ గీ త

శ్రీమ దుమా మహేశ్వర సంవాద రూప మైన శ్రీమ దధ్యాత్మ రామాయణమున ఉత్తరకాండమునందు, శ్రీరామగీత గీతమై యున్నది. దీనిని పరమేశ్వరుడు పార్వతికి ఉపదేశించినాడు. శ్రీరామగీత సమస్త శ్రుతిసార సంగ్రహము. అతిరహస్య మగు జ్ఞానవిద్య. దీనిని పఠించి తెలిసికొనిన పిదప, ఇంక తెలిసికొనవలసిన దేదియు నుండదు. సవిమర్శమైన మనస్సుతో దీనిని విచారించి, మననము చేయు బుద్ధిమంతుడు పడయరాని పరమార్థము లేదు. అతడు సమస్త కర్మబంధములనుండి విముక్తుడై, తారకరూప మగు రామ తత్త్వమే తానుగా నగును.

ప్రపంచతత్త్వమును, తన్మోక్షమును, దుఃఖనివారణోపాయమును, పరి పూర్ణానందమయ మగు బ్రహ్మమును, బోధింపు మని యడుగగా, లక్ష్మణునకు శ్రీరామచంద్రభగవానుడు, ఆత్మతత్త్వమును సులభముగా బోధించెను. అది విని లక్ష్మణుడు ఛిన్నసంశయు డయ్యెను.

కావున, నిత్యపారాయణ విధానమున శ్రీరామగీతను పఠించువారలదే మహాభాగ్యము. శ్రీరామగీతా స్వరూపము ఇది.

శ్రీ మహాదేవ ఉవాచ

తతో జగన్మంగలమంగలాత్మనా
విధాయ రామాయణకీర్తి ముత్తమామ్,
చచార పూర్వాచరితం రఘూత్తమో,
రాజర్షివర్యై రభిసేవితం యథా. ౧

సౌమిత్రిణా పృష్ట ఉదారబుద్ధినా
రామః కథాః ప్రాహ పురాతనీః శుభాః,
రాజ్ఞః ప్రమత్తస్య నృగస్య శాపతో
ద్విజస్య తిర్యక్త్వ మథాహ రాఘవః. ౨

కదాచి దేకాంత ఉపస్థితం ప్రభుం
రామం రమాలాలితపాదపంకజమ్,

శ్రీ మహాదేవుడు చెప్పెను

రఘుకులశ్రేష్ఠు డగు శ్రీరామచంద్రుడు, జగన్మంగళ మంగళమైన దేహముతో రావణవధాదికములను గావించి, అనంతరము ఇక్ష్వాకుప్రభృతి పూర్వరాజర్షివర్యు లాచరించినట్లు ధర్మము నాచరించెను. ౧

తన తమ్ము డగు లక్ష్మణు డడుగగా, శ్రీరామచంద్రుడు, పవిత్రము లైన పూర్వకథలను పెక్కింటిని చెప్పెను. ప్రమత్తు డైన నృగమహారాజునకు శాపప్రాప్తి మున్నగు కథలను దెలిపెను.

ఒకనాడు ఏకాంతమున గూర్చుండి యున్న శ్రీరామచంద్రుని దరిసి, లక్ష్మణుడు, శుద్ధమైన భావముతో, భక్తివినమ్రుడై, ఇట్లు పలికెను. ౩

సౌమిత్రి రాసాదితశుద్ధభావనః
ప్రణమ్య భక్త్యా వినయాన్వితోఽబ్రవీత్. ౩

సౌమిత్రి రువాచ

త్వం శుద్ధబోధోఽసి హి సర్వదేహినా
మాత్మా స్యధీశోఽసి నిరాకృతిః స్వయమ్,
ప్రతీయసే జ్ఞానదృశాం మహామతే!
పాదాబ్జభృంగాహితసంగసంగినామ్. ౪

అహం ప్రపన్నోఽస్మి పదాంబుజం ప్రభో!
భవాపవర్గం తవ యోగిభావితమ్,
యథాంజసాఽజ్ఞాన మపారవారిధిం
సుఖం తరిష్యామి తథానుశాధి మామ్. ౫

శ్రుత్వాథ సౌమిత్రివచోఽఖిలం తదా
ప్రాహ ప్రపన్నార్తిహరః ప్రసన్నధీః,

లక్ష్మణు డనెను

నీవు శుద్ధబోధస్వరూపుడవు. సర్వదేహులకు ఆత్మవు. అధీశుడవు. నిరాకృతివి. నీపాదాబ్జములయందు తుమ్మెదలువలె తగులువడి యుండు మహాత్ములసేవతో, జ్ఞానదృష్టి గలిగినవారలకు గోచరించుచుందువు ౪

యోగభావితమై, భవమును దాటించు నీపదాంబుజమును నేను శరణు పొందినాను. అపారమైన అజ్ఞానసముద్రమును సుఖముగా తరింప గలుగు నుపాయమును నా కుపదేశింపుము. ౫

విజ్ఞాన మజ్ఞానతమఃప్రశాంతయే,
శ్రుతిప్రపన్నం క్షితిపాలభూషణః. ౬

శ్రీరామ ఉవాచ

ఆదౌ స్వవర్ణాశ్రమవర్ణితాః క్రియాః
కృత్వా సమాసాదితశుద్ధమానసః,
సమాప్య తత్పూర్వ ముపాత్తసాధనః
సమాశ్రయే త్సద్గురు మాత్మలబ్ధయే. ౭
క్రియా శరీరోద్భవహేతు రాదృతా
ప్రియాప్రియౌ తౌ భవతః సురాగిణః,
ధర్మేతరౌ తత్ర పునః శరీరకం
పునః క్రియా చక్రవ దీర్యతే భవః. ౮

లక్ష్మణునివాక్యములు విని, ప్రపన్నార్తిహారుడైన శ్రీరాముడు, అజ్ఞానాంధకారము అడగిపోవుటకు, విజ్ఞానము నుపదేశింప మొదలిడెను. ౬

శ్రీరాముడు చెప్పెను

లక్ష్మణా ! మొట్టమొదట తన వర్ణమునకు ఆశ్రమమునకు జెప్పబడిన కర్మముల నాచరించి, శుద్ధమైన అంతఃకరణము కలవాడై, పురుషుడు, శమదమాది సాధనసంపత్తి సంపాదించుకొని, ఆత్మజ్ఞానమును బడయుటకు సద్గురువును శరణనవలెను. ౭

కర్మ, శరీరోత్పత్తికి కారణము. కర్మాసక్తుడగువానికి ఇష్టము, అనిష్టము కలుగుచుండును. వానిద్వారా ధర్మము అధర్మము ప్రాప్తించును. వానిద్వారా మరల శరీరము కలుగును. దానితో మరల కర్మలను జేయుట ఆరంభమగును, ఇట్లు సంసారము చక్రమువలె సాగుచు నుండును. ౮

అజ్ఞాన మేవాస్య హి మూలకారణం
తద్ధాన మేవాత్ర విధౌ విధీయతే,
విద్యైవ తన్నాశవిధౌ పటీయసీ
న కర్మ తజ్జం సవిరోధ మీరితమ్. ౯

నాజ్ఞానహాని ర్నచ రాగసంక్షయో
భవే త్తతః కర్మ సదోష ముద్భవేత్,
తతః పునః సంసృతి ర ప్యవారితా
తస్మా ద్బుధో జ్ఞానవిచారవాన్ భవేత్. ౧౦

నను క్రియా వేదముఖేన చోదితా
తథైవ విద్యా పురుషార్థసాధనమ్,

సంసారమునకు మూలకారణము అజ్ఞానమే. కావున, అజ్ఞాననాశమే సంసారనాశమునకు సాధనముగా శాస్త్రములు చెప్పుచున్నవి. అజ్ఞానమును జ్ఞాన మొక్కటియే నశింపజేయ గలుగును. కాని, కర్మ కాదు. అజ్ఞానమువలన పుట్టుకర్మ అజ్ఞానమునకు విరుద్ధము కాదు. ౯

కర్మద్వారా, అజ్ఞాననాశముగాని, రాగక్షయముగాని, కలుగనేరదు. పైగా, దానివలన దోషభూయిష్ఠ మైన కర్మ కలుగును. దానివలన, నివారింపరానిదై సంసారము చుట్టుకొనును. కావున, బుద్ధిమంతు డగువాడు, జ్ఞానవిచారపరాయణుడు కావలెను. ౧౦

జ్ఞానము పురుషార్థసాధన మైనట్లే, కర్మకూడ వేదవిహితమే. ప్రాణులు దానిని తప్పక ఆచరింపవలెను. అట్లాచరింపబడిన,

కర్తవ్యతా ప్రాణభృతః ప్రచోదితా
విద్యాసహాయత్వ ముపైతి సా పునః. ౧౧

కర్మాకృతౌ దోష మపి శ్రుతి ర్జగౌ
తస్మా త్సదా కార్య మిదం ముముక్షుణా,
నను స్వతంత్రా ధ్రువకార్యకారిణీ
విద్యా న కించి న్మనసా ప్యపేక్షతే. ౧౨

న సత్యకార్యోపి హి యద్వ దధ్వరః
ప్రకాంక్షతేఽన్యా నపి కారకాదికాన్,
తథైవ విద్యా విధితః ప్రకాశితై
ర్విశిష్యతే కర్మభి రేవ ముక్తయే. ౧౩

నది జ్ఞానమునకు సాధన మగును. అని వేదము తెలుపు
చున్నది. ౧౧

అంతియగాక, కర్మ నాచరింపకున్నచో, దోషమునుగూడ
శ్రుతి చెప్పుచున్నది. కావున, ముముక్షువగువాడు, ఎల్లప్పు
డును కర్మము నాచరింపవలెను. మఱియు, జ్ఞానము స్వతంత్రము.
అది స్వయముగా ఫలము నీయగలదు. మనస్సు మున్నగువాని
సహాయము జ్ఞానమున కక్కఱలేదు. ౧౨

యజ్ఞము వేదవిహితమే. అయినను, అన్యకారకాదిక
ముల నపేక్షించుచున్నదిగదా! అట్లే, విధివిహితములైన కర్మ
ములద్వారానే జ్ఞానముకూడ ముక్తిసాధన మగును. ౧౩

అని, వితర్కవాదు లెవరైన నందురుగాక. అది అసంగ
తము. వారివాదములో ప్రత్యక్షముగా విరోధము కనబడు

కేచి ద్వదంతీతి వితర్క వాదిన
స్తద ప్యసద్దృష్టవిరోధకారణాత్,
దేహాభిమానా దభివర్ధతే క్రియా
విద్యా గతాహంకృతితః ప్రసిధ్యతి. ౧౪

విశుద్ధ విజ్ఞాన విరోచనాంచితా
విద్యాత్మవృత్తి శ్చరమేతి భణ్యతే,
ఉదేతి కర్మాఖిలకారకాదిభి
ర్నిహంతి విద్యాఖిలకారకాదికమ్. ౧౫

తస్మా త్త్యజే త్కార్య మశేషతః సుధీ
ర్విద్యావిరోధా న్న సముచ్చయో భవేత్,
ఆత్మానుసంధానపరాయణః సదా
నివృత్తసర్వేంద్రియవృత్తిగోచరః. ౧౬

చున్నది. ఎందువలన నన__ దేహాభిమానమువలన కర్మ పుట్టును. అహంకారము నశించుటద్వారా జ్ఞానము సిద్ధించును. ౧౪

విశుద్ధ విజ్ఞాన ప్రకాశముతో ఉద్భాసింపజేయబడు చరమాత్మవృత్తి, జ్ఞాన మని చెప్పబడును. అఖిలకారకాదులద్వారా కర్మ ముదయించును. జ్ఞానము అఖిలకారకాదికములను నశింపజేయును. ౧౫

కావున, బుద్ధిమంతు డగునాతడు, జ్ఞానమునకు విరోధి యగుటవలన, సమస్తకర్మమును వదలివేసి, ఇంద్రియవృత్తుల నన్నిటినుండి నివృత్తుడై, ఆత్మానుసంధాన పరాయణుడు, కావలెను. ౧౬

యావ చ్ఛరీరాదిషు మాయయాత్మధీ
స్తావ ద్విధేయో విధివాదకర్మణామ్,
నేతీతివాక్యై రఖిలం నిషిధ్య తద్
జ్ఞాత్వా పరాత్మాన మథ త్యజేత్ క్రియాః. ౧౭

యదా పరాత్మాత్మవిభేదభేదకం
విజ్ఞాన మాత్మ న్యవభాతి భాస్వరమ్,
తదైవ మాయా ప్రవిలీయతేఽఞ్జసా
సకారకా కారణ మాత్మసంసృతేః. ౧౮

శ్రుతిప్రమాణాభివినాశితా చ సా
కథం భవిష్య త్యపి కార్యకారిణీ?
విజ్ఞానమాత్రా దమలాద్వితీయత
స్తస్మా దవిద్యా న పున ర్భవిష్యతి. ౧౯

మాయామోహితుడై శరీరాదులయందు ఆత్మత్వము గలిగి యుండునంతదనుక, విధివిహితములైన కర్మముల నాచరింపవలెను. నేతినేతి వాక్యములద్వారా అనాత్మవస్తునిషేధముతో, ఆత్మవస్తువును దెలిసికొనినపిమ్మట, సమస్తకర్మములను విడిచి వేయవలెను. ౧౭

పరమాత్మజీవాత్మల భేదమును దూరము చేయుచు, విజ్ఞానము తనయందు భాసించుకొలది, సంసారకారణకర్మమంతయు, ఉపకరణములతోగూడ లయము నొందును. ౧౮

శ్రుతిప్రమాణములచే వినాశితమైన కర్మము, మరల ఎట్లు తనపనిని సాగింప గలుగును ? ఉత్పన్నమైన విజ్ఞానము అమలము అద్వితీయము నగుటచే, అజ్ఞానము మరల తల యెత్తజాలదు. ౧౯

యది స్మ నష్టా న పునః ప్రసూయతే
కర్తాఽహ మస్మీతి మతిః కథం భవేత్?
తస్మాత్ స్వతంత్రా న కిమ ప్యపేక్షతే
విద్యా విమోక్షాయ విభాతి కేవలా. ౨౦

సా తైత్తిరీయశ్రుతి రాహ సాదరం
న్యాసం ప్రశస్తాఖిలకర్మణాం స్ఫుటమ్,
ఏతావ ది త్యాహ చ వాజినాం శ్రుతిః
జ్ఞానం విమోక్షాయ, న కర్మ సాధనమ్. ౨౧

విద్యాసమత్వేన తు దర్శిత స్త్వయా
క్రతు ర్న దృష్టాంత ఉదాహృత స్సమః,
ఫలైః పృథక్త్వా ద్బహుకారకైః క్రతు
స్సంసాధ్యతే జ్ఞాన మతో విపర్యయమ్. ౨౨

నశించిపోయిన అజ్ఞానము, మరల కలుగనప్పుడు, ఇక, నేను కర్త నను బుద్ధి యెట్లు కలుగును? కావున, జ్ఞానము స్వతంత్ర మైనది. జీవునకు మోక్షము నిచ్చుటయందు దానికి ఇతరాపేక్ష లేదు. ౨౦

అంతియగాక, సకలకర్మసంన్యాసము ఉత్తమ మని తైత్తిరీయశ్రుతి చెప్పుచున్నది. విమోక్షమునకు జ్ఞానమే సాధనము కాని, కర్మ కా దని వాజసనేయశ్రుతి చెప్పుచున్నది. ౨౧

నీవు (అనగా వితర్కవాది) జ్ఞానమునకు యజ్ఞమును దృష్టాంతముగా జెప్పినావు. అది సరియైనది కాదు. ఎందువలన నన— రెంటికి ఫలములు భిన్నభిన్నములుగా నున్నవి. యజ్ఞము, యజమాన ఋత్విగాది బహుళ కారకములతో సిద్ధ మగుచున్నది. జ్ఞానము అట్లు కారకసాధ్యము కాదు. ౨౨

సప్రత్యవాయో హ్యహ మిత్యనాత్మధీ
రజ్ఞప్రసిద్ధా న తు తత్త్వదర్శినః,
తస్మా ద్బుధై స్త్యాజ్య మపి క్రియాత్మభి
ర్విధానతః కర్మ విధిప్రకాశితమ్. ౨౩

శ్రద్ధాన్విత స్తత్త్వమసీతి వాక్యతో
గురోః ప్రసాదా దపి శుద్ధమానసః,
విజ్ఞాయ చైకాత్మ్య మథాత్మజీవయో
స్సుఖీ భవే న్మేరు రివాప్రకంపనః. ౨౪

ఆదౌ పదార్థావగతి ర్హి కారణం
వాక్యార్థవిజ్ఞానవిధౌ విధానతః,
తత్త్వంపదార్థౌ పరమాత్మజీవకా
వసీతి చైకాత్మ్య మథానయో ర్భవేత్. ౨౫

కర్మమును జేయకుండిన నేను తప్పక ప్రాయశ్చిత్తమును పొందుదును అనుబుద్ధి, అజ్ఞానికి ఉండునుగాని జ్ఞానికి లేదు. అందువలన, వికారరహిత మైన చిత్తము గల జ్ఞానులు, విధి ప్రకాశితమైన వివిధకర్మమును విడనాడవలెను. ౨౩

శ్రద్ధావంతుడై, గురుప్రసాదమున తత్త్వమసి వాక్యము ద్వారా, జీవాత్మపరమాత్మల యైక్యము నెఱిగికొని, మేరువు వలె నిశ్చలుడై సుఖి కావలెను. ౨౪

మొదట, వాక్యార్థము నెఱిగికొనుటకు, పదముల యర్థము నవగాహనము చేసికొనవలెను. తత్, త్వం, పదములకు, వరుసగా పరమాత్మ, జీవాత్మ, అని అర్థము. అసి అనగా ఈ రెంటికిని ఐక్యము అని అర్థము. ౨౫

ప్రత్యక్పరోక్షాదివిరోధ మాత్మనో
ర్విహాయ సంగృహ్య తయో శ్చిదాత్మతామ్,
సంశోధితాం లక్షణయా చ లక్షితాం
జ్ఞాత్వా స్వ మాత్మాన మథాద్వయో భవేత్. ౨౬

ఏకాత్మకత్వా జ్జహతీ న సంభవే
త్తథాఽజహల్లక్షణతా విరోధతః,
సోఽయంపదార్థా వివ భాగలక్షణా
యుజ్యేత తత్త్వంపదయో రదోషతః. ౨౭

రసాదిపంచీకృతభూతసంభవం
భోగాలయం దుఃఖసుఖాదికర్మణామ్,
శరీర మాద్యంతవ దాదికర్మజం
మాయామయం స్థూల ముపాధి మాత్మనః. ౨౮

జీవాత్మ పరమాత్మలకు, ప్రత్యక్ పరోక్షాది విరోధమును వదలివేసి, లక్షణావృత్తిలక్షిత మైన వాని చిదాత్మత్వమును బాగుగా దెలిసికొని, అదియే స్వాత్మగా నెఱిగి, ఈవిధమున అద్వితీయుడు అగును. ౨౬

ఈ తత త్వం పదార్థముల విషయమై, ఒకేరూపము గల దనుటచేత, జహల్లక్షణగాని, విరుద్ధ మగుటచేత, అజహల్లక్షణగాని, ఘటిల్ల నేరదు. వాడే వీడు అని చెప్పు సః అయం పదార్థములయందు వలె, తత్ త్వం పదములకు, దోషము లేని దగుటచేత, భాగత్యాగ లక్షణను గ్రహింపవలెను. ౨౭

పంచీకృతము లైన పృథివ్యాదులవలన పుట్టి, సుఖదుఃఖాది కారణమై, చావు పుట్టువులు కలిగి, ప్రారబ్ధమువలన

సూక్ష్మం మనోబుద్ధిదశేంద్రియై ర్యుతం
ప్రాణై రపంచీకృతభూతసంభవమ్,
భోక్తు స్సుఖాదే రనుసాధనం భవే
చ్ఛరీర మన్య ద్విదు రాత్మనో బుధాః. ౨౯

అనా ద్యనిర్వాచ్య మపీహ కారణం
మాయాప్రధానం తు పరం శరీరకమ్,
ఉపాధిభేదా త్తు యతః పృథక్ స్థితం
స్వాత్మాన మాత్మ న్యవధారయేత్ క్రమాత్. ౩౦

కోశే ష్వయం తేషు తు తత్తదాకృతి
ర్విభాతి సంగాత్ స్ఫటికోపలో యథా,

మరల మరల బుట్టుచు, మాయామయ మైన యీ శరీరము, జీవునకు స్థూలోపాధి యని చెప్పబడుచున్నది. ౨౮

మనో బుద్ధి దశేంద్రియములు కలిగి, అపంచీకృతము లైన భూతములవలన బుట్టి, సుఖాద్యనుభవమునకు సాధనమైన శరీరమును, విద్వాంసులు, జీవునకు సూక్ష్మ శరీర మని చెప్పుదురు. ౨౯

అనాది, అనిర్వాచ్యము, మాయామయము, నగు కారణ శరీరము, జీవునకు మూడవ శరీర మని చెప్పబడుచున్నది. ఇట్లు ఉపాధిభేదముచే సర్వదా వేఱుగా నున్న ఆత్మస్వరూపమును క్రమముగా తనహృదయమున నిశ్చయము చేసికొనవలెను. ౩౦

ఆత్మ, ఆయా కోశములయందు తత్సంగమువలన, స్ఫటికమువలె, తత్తదాకృతిని గొని వెలుగొందును. బాగుగా విచా

అసంగరూపోఽయ మజోఽ మృతోఽద్వయో
విజ్ఞాయతేఽస్మిన్ పరితో విచారితే. ౩౧

బుద్ధే స్త్రిధా వృత్తి రపీహ దృశ్యతే
స్వప్నాదిభేదేన గుణత్రయాత్మనః,
అన్యోన్యతోఽ స్మిన్ వ్యభిచారతో మృషా
నిత్యే పరే బ్రహ్మణి కేవలే శివే. ౩౨

దేహేంద్రియప్రాణమనశ్చిదాత్మనాం
సంఘా దజస్రం పరివర్తతే ధియః,
వృత్తి స్తమోమూలతయాఽజ్ఞలక్షణా
యావ ద్భవే త్తావ దసౌ భవోద్భవః. ౩౩

రించినచో, ఈ ఆత్మ, అద్వితీయ మగుటచే, సంగము లేనిది, పుట్టనిది అని నిశ్చయ మగును. ౩౧

త్రిగుణాత్మక యగు బుద్ధికి, స్వప్నాదిభేదముచే త్రివిధమైన వృత్తి, గోచరించుచున్నది. కాని, ఈ మూడువృత్తులు, ఒకొక్కటి రెండవదానిలో వ్యభిచరించుచుండుటచేత, నిత్యము, పరము, కేవలము, శివము, నగు బ్రహ్మమునందు లేవు. ౩౨

దేహేంద్రియ మన శ్చిదాత్మల సంగమువలన, బుద్ధివృత్తి, నిరంతరము పరివర్తన నొందుచుండును. ఈ వృత్తి తమోమూలకము. కావున, అజ్ఞానమయ మని తెలిసికొనవలెను. ఇది యుండునంతవఱకు, సంసారము కలుగుచునే యుండును. ౩౩

నేతి ప్రమాణేన నిరాకృతాఖిలో
హృదా సమాస్వాదితచిద్ఘనామృతః,
త్యజే దశేషం జగ దాత్తసద్రసం
పీత్వా యథాంభః ప్రజహాతి తత్ఫలమ్. ౩౪

కదాచి దాత్మా న మృతో న జాయతే
న క్షీయతే నాపి వివర్ధతేఽనవః,
నిరస్తసర్వాతిశయ స్సుఖాత్మకః
స్వయంప్రభ స్సర్వగతోఽయ మద్వయః. ౩౫

ఏవంవిధే జ్ఞానమయే సుఖాత్మకే
కథం భవో దుఃఖమయః ప్రతీయతే?
అజ్ఞానతోఽధ్యాసవశాత్ ప్రకాశతే
జ్ఞానే విలీయేత విరోధతః క్షణాత్. ౩౬

నేతినేతి వాక్య ప్రమాణములద్వారా సమస్తమును త్రోసిపుచ్చి, హృదయమున చిద్ఘనామృతము నాస్వాదించి, జగత్తు నెఱిగి, సారభూత మగు బ్రహ్మమును గ్రహించి, ఆ జగత్తును, కొబ్బరినీరు త్రాగినవెనుక పైడెక్కనువలె, విడిచి వేయవలెను. ౩౪

ఆత్మ యెన్నడును పుట్టదు. గిట్టదు. తఱుగదు. పెరుగదు. ప్రాతది కాదు. అన్నిటికంటెను అతిశయిత మైనది. సుఖాత్మకము. స్వయంప్రభము. సర్వగతము. అద్వయమును. ౩౫

ఇట్లు జ్ఞానమయ మై సుఖాత్మక మైన దానియందు, దుఃఖమయ మైన సంసారము ఎట్లు ప్రతీయమాన మగును? అధ్యాసవశమున, అజ్ఞానమువలన, ఇది కనిపించును. జ్ఞానము అజ్ఞానము

యదన్య దన్యత్ర విభావ్యతే భ్రమా
దధ్యాస మిత్యాహు రముం విపశ్చితః,
అసర్పభూతే హి విభావనం యథా
రజ్జ్వాదికే తద్వ దపీశ్వరే జగత్. ౩౭

నికల్పమాయారహితే చిదాత్మకే౽
హంకార ఏష ప్రథమః ప్రకల్పితః,
అధ్యాస ఏవాత్మని సర్వకారణే
నిరామయే బ్రహ్మణి కేవలే పరే. ౩౮

ఇచ్ఛాది రాగాది సుఖాది ధర్మికా
స్సదా ధియ స్సంసృతిహేతవః పరే,

కంటె విరుద్ధము కావున, నిది, జ్ఞానముద్వారా క్షణములో లయించిపోవును. ౩౬

భ్రాంతివశమున ఒకదానియందు మఱొకదానిప్రతీతి కలుగుటయే అధ్యాస, యని విద్వాంసులు చెప్పుచున్నారు. సర్పము కాని త్రాడు మున్నగువానియందు సర్పభ్రాంతి కలుగునట్లే, ఈశ్వరునియందును జగద్భ్రాంతి కలుగుచున్నది. ౩౭

వికల్పము మాయ లేకుండ, సర్వకారణమై నిరామయమై కేవలమై చిదాత్మకమై యుండు పరబ్రహ్మమునందు ప్రప్రథమమున, అహంకారరూప మగు ఈ అధ్యాసము, ప్రకల్పిత మయ్యెను. ౩౮

ఆత్మయందు ఇచ్ఛ, అనిచ్ఛ, రాగము, ద్వేషము, సుఖము, దుఃఖము, ఇత్యాది ధర్మములు గల బుద్ధివృత్తులు కలిగి, సంసారమునకు హేతువు లగుచున్నవి. అంతియే. నిద్ర

యస్మా త్ప్రసుప్తౌ తదభావతః పర
స్సుఖస్వరూపేణ విభావ్యతే హి నః. ౩౯

అనాద్యవిద్యోద్భవబుద్ధిబింబితో
జీవః ప్రకాశోఽయ మి తీర్యతే చితః,
ఆత్మా ధియ స్సాక్షితయా పృథక్ స్థితో
బుద్ధ్యాఽపరిచ్ఛిన్నపర స్స ఏవ హి. ౪౦

చిద్బింబసాక్ష్యాత్మధియాం ప్రసంగత
స్త్వేకత్ర వాసా దనలాక్తలోహవత్,
అన్యోన్య మధ్యాసవశాత్ ప్రతీయతే
జడాజడత్వం చ చిదాత్మచేతసోః. ౪౧

గురో స్సకాశా దపి వేదవాక్యత
స్సంజాతవిద్యానుభవో నిరీక్ష్య తమ్,

పోయినపుడు అ వన్నియు లేక లయించిపోవుటచే, ఆత్మ సుఖస్వరూపముగానే భాసించును గదా! ౩౯

అనాది యగు నవిద్యవలన బొడమిన బుద్ధియందు ప్రతిబింబించిన చిత్ప్రకాశమే జీవు డనబడును. బుద్ధికి సాక్షియై, దానికంటె వేఱుగా నుండి, బుద్ధిపరిచ్ఛిన్నుడు గానివాడే పరమాత్మ.

అగ్నిచే గాల్పబడిన లోహమునవలె, చిదాభాసు డగు ఆత్మ, బుద్ధి, ఒకేచోట నుండుటచేత, పరస్పరాధ్యాసము కలిగి, వానివాని చేతనతాచేతనత్వములు ఒండొంట స్ఫురించును. ౪౧

గురూపదేశమువలనను, వేదవాక్యములవలనను, జ్ఞానానుభవము గలిగి, హృదయస్థితమై ఉపాధివర్జితమైన ఆత్మను

స్వాత్మాన మాత్మస్థ ముపాధివర్జితం
త్యజే దశేషం జడ మాత్మగోచరమ్. ౪౨

ప్రకాశరూపోఽహ మజోఽహ మద్వయోఽ
సకృ ద్విభాతోఽహ మతీవ నిర్మలః,
విశుద్ధవిజ్ఞానఘనో నిరామయ
స్సంపూర్ణ ఆనందమయోఽహ మక్రియః. ౪౩

సదైవ ముక్తోఽహ మచింత్యశక్తిమా
నతీంద్రియజ్ఞాన మవిక్రియాత్మకః,
అనంతపారోఽహ మహర్నిశం బుధై
ర్విభావితోఽహం హృది వేదవాదిభిః. ౪౪

తెన్నగా దెలిసికొని, ఆత్మయందు ప్రతీయమాన మగు దేహాది జడపదార్థములను ద్రోసివేయవలెను. ౪౨

నేను, ప్రకాశస్వరూపుడను. అజుడను. అద్వితీయుడను. నిరంతర భాసమానుడను. అతినిర్మలుడను. విశుద్ధ విజ్ఞాన ఘనుడను. నిరామయుడను. సంపూర్ణుడను. ఆనందమయుడను. అక్రియుడను. ౪౩

నేను, సర్వదా ముక్తుడను. అచింత్య శక్తిమంతుడను. అతీంద్రియ జ్ఞాన స్వరూపుడను. అవికారాకారుడను. అనంత పారుడను. వేదవాదు లగు విద్వాంసులు నన్ను నిరంతరము తమ హృదయములలో జింతించుచుందురు. ౪౪

ఏవం సదాత్మాన మఖండితాత్మనా
విచారమాణస్య విశుద్ధభావనా,
హన్యా దవిద్యా మచిరేణ కారకై
ర్రసాయనం యద్వ దుపాసితం రుజః. ౪౫

వివిక్త ఆసీన ఉపారతేంద్రియో
వినిర్జితాత్మా విమలాంతరాశయః,
విభావయే దేక మనన్యసాధనో
విజ్ఞానదృ క్కేవల ఆత్మసంస్థితః. ౪౬

విశ్వం య దేత త్పరమాత్మదర్శనం
విలాపయే దాత్మని సర్వకారణే,
పూర్ణ శ్చిదానందమయోఽవతిష్ఠతే
న వేద బాహ్యం న చ కించి దాంతరమ్. ౪౭

ఇట్లు అనవరతము అఖండవృత్తితో ఆత్మచింతనము గావించువాని యంతఃకరణమున నుదయించిన విశుద్ధభావన, నియమానుసారముగా సేవింపబడిన ఔషధము రోగమునువలె, వెంటనే అజ్ఞానమును నశింపజేయును. ౪౫

ఏకాంతస్థలమున గూరుచుండి, విషయములనుండి యింద్రియముల నరికట్టి, అంతఃకరణమును జయించి, ఆత్మస్థితుడై, ఇతర ఆశ్రయము నేదియు గోనక, శుద్ధచిత్తుడై ఆత్మచింతన పరాయణు డగువాడు, కేవల విజ్ఞానదృష్టిద్వారా అద్వితీయు డగు నాత్మను భావన చేయవలెను. ౪౬

ఈ విశ్వము పరమాత్మస్వరూపమే అని భావించి, సర్వకారణ మగు పరమాత్మయందు లీనము చేయవలెను. ఇట్లు

పూర్వం సమాధే రఖిలం విచింతయే
దోంకారమాత్రం సచరాచరం జగత్,
త దేవ వాచ్యం ప్రణవో హి వాచకో
విభావ్యతేఽజ్ఞానవశా న్న బోధతః. ౪౮

అకారసంజ్ఞః పురుషో హి విశ్వకో
హ్యుకారక స్తైజస ఈర్యతే క్రమాత్,
ప్రాజ్ఞో మకారః పరిపఠ్యతేఽఖిలై
స్సమాధిపూర్వం న తు తత్త్వతో భవేత్. ౪౯

విశ్వం త్వకారం పురుషం విలాపయే
దుకారమధ్యే బహుధా వ్యవస్థితమ్,

పరిపూర్ణుడై చిదానందరూపమున నుండునాతడు, లోపలగాని, వెలుపలగాని, దేనిని జూడడు. ౪౭

సమాధికి బూర్వము, ఈ చరాచర జగ మంతయు ఓం కారమాత్రమే అని చింతింపవలెను. ఈ సంసారము వాచ్యము. ప్రణవము తద్వాచకము. అజ్ఞానవశమున ఈ సంసారము, ప్రతీయమాన మగును. జ్ఞానము కలిగినవెంటనే అది లయించును. ౪౮

అకారము విశ్వవాచకు డగు పురుషుడు (జాగ్రదభిమాని); ఉకారము తైజసుడు (స్వప్నాభిమాని); మకారము ప్రాజ్ఞుడు (సుషుప్త్యభిమాని); అని వచింతురు. ఈ వ్యవస్థ సమాధికి పూర్వమే కలదుగాని, తత్త్వావమర్శమున మాత్ర మిది లేదు. ౪౯

అకారరూపు డగు విశ్వుని, ఉకారమునందును; ఉకార రూపు డగు తైజసుని, మకారమునందును, లీనము చేయవలెను.

తతో మకారే ప్రవిలాప్య తైజసం
ద్వితీయవర్ణం ప్రణవస్య చాంతిమే. ౫౦

మకార మ ప్యాత్మని చిద్ఘనే పరే
విలాపయేత్ ప్రాజ్ఞ మపీహ కారణమ్,
సోఽహం పరం బ్రహ్మ సదా విముక్తిమ
ద్విజ్ఞానదృ జ్ముక్త ఉపాధితోఽమలః. ౫౧

ఏవం సదా జాతపరాత్మభావనః
స్వానందతుష్టః పరివిస్మృతాఖిలః,
ఆస్తే స నిత్యాత్మసుఖప్రకాశక
స్సాక్షా ద్విముక్తోఽచలవారిసింధువత్. ౫౨

ఏవం సదాభ్యస్తసమాధియోగినో
నివృత్తసర్వేంద్రియగోచరస్య హి,

కారణాత్మము ప్రాజ్ఞరూపము నగు మకారమును, చిద్ఘనరూప పరమాత్మయందు లీనము చేయవలెను. అంతట, నిత్యముక్త, విజ్ఞానస్వరూప, ఉపాధిరహిత, నిర్మల, పరబ్రహ్మమే నేను, అని భావింపవలెను. ౫౧

ఇట్లు ఎల్లప్పుడు పరమాత్మభావన చేయుచు, చేయుచు, ఆత్మానందమున మునిగి, దృశ్యప్రపంచము నంతయు మఱచి, నిత్యము ఆత్మానందము ననుభవించు నాతడు, తరంగములులేని సముద్రమువలె నిశ్చలుడై, సాక్షాత్తు ముక్తు డగును. ౫౨

ఇట్లు నిరంతర సమాధి యోగాభ్యాస పరాయణుడై, సర్వేంద్రియ విషయ విముఖుడై, కామక్రోధాది రిపువర్గము

వినిర్జితాశేషరిపో రహం సదా
దృశ్యో భవేయం జితషడ్గుణాత్మనః. ౫౩

ధ్యాత్వైవ మాత్మాన మహర్నిశం ముని
స్తిష్ఠే త్సదా ముక్తసమస్తబంధనః,
ప్రారబ్ధ మశ్నన్నభిమానవర్జితో
మ య్యేవ సాక్షాత్ ప్రవిలీయతే తతః. ౫౪

ఆదౌ చ మధ్యే చ తథైవ చాంతతో
భవం విదిత్వా భయశోకకారణమ్,
హిత్వా సమస్తం విధివాదచోదితం
భజేత్ స్వ మాత్మాన మథాఖిలాత్మనామ్. ౫౫

ఆత్మ న్యభేదేన విభావయ న్నిదం
భవ త్యభేదేన మయాఽఽత్మనా తదా,

నంతయు గెలిచి, మనస్సును పంచజ్ఞానేంద్రియములను వశపఱుచుకొను యోగికి నేను సాక్షాత్కరింతును. ౫౩

రేయుంబవళ్లు ఇట్లు ఆత్మచింతనము గావించుచు, ముని యగువాడు, సమస్తకర్మబంధములనుండి విముక్తుడై, అభిమానమును వదలి, ప్రారబ్ధము ననుభవించుచు, ఉండి, తుట్టతుదకు నాయందే లయ మొందును. ౫౪

మొదట, నడుమ, చివర, ఎల్లెడ, సంసారము భయశోకాదికారణమే, అని తెలిసికొని, విధివాదచోదితమైన కర్మజాతము నంతయు విడిచి, అఖిలాత్మ యగు పరమాత్మను సేవింపవలెను. ౫౫

యథా జలం వారినిధౌ, యథా పయః
క్షీరే, వియ ద్వ్యోమ్న్యనిలే యథాఽనిలః. ౨౯

ఇత్థం య దీక్షేత హి లోకసంస్థితో
జగ న్మృషైవేతి విభావయ న్మునిః,
నిరాకృతత్వా చ్ఛ్రుతియుక్తిమానతో
య థేందుభేదో దిశి దిగ్భ్రమాదయః. ౩౦

యావ న్న పశ్యే దఖిలం మదాత్మకం
తావ న్మదారాధనతత్పరో భవేత్,
శ్రద్ధాలు రత్యూర్జితభక్తిలక్షణో
య స్తస్య దృశ్యోఽహ మహర్నిశం హృది. ౩౧

సముద్రమునందు జలము, పాలలో పాలు, మహాకాశమున ఘటాకాశము, వాయువునందు వాయువు, ఒకటియే యగునట్లు, ఈ సమస్తమును ఆత్మకంటె భిన్నము కా దని తలచువాడు, పరమాత్మకంటె నభిన్నుడై యుండును. ౨౯

దృశ్యమాన మగు నిది యంతయు, శ్రుతి యుక్తి ప్రమాణములతో బాధితమై నిరాకృత మగుటవలన, ఒకే చంద్రునియందు అనేకభ్రమ, ఒకేదిక్కునందు అనేకదిక్కుల భ్రమ, కలుగునట్లు మిథ్యయే యని తలచుచు, మునియగువాడు, లోకస్థితు డయ్యు, లోకము నిట్లు చూచుచుండవలెను. ౩౦

ఈ సమస్తమును మదాత్మకమునుగా జూడనంతపర్యంతము, నన్ను ఆరాధించుచునే యుండవలెను. శ్రద్ధ గలిగి, గాఢమైన భక్తితో నుండువాని హృదయమున అహర్నిశము నేను సాక్షాత్కరించు చుందును. ౩౧

రహస్య మేత చ్ఛ్రుతిసారసంగ్రహం
మయా వినిశ్చిత్య తవోదితం ప్రియ !
య స్త్వేత దాలోచయ తీహ బుద్ధిమా౯
స ముచ్యతే పాతకరాశిభిః క్షణాత్. ౫౯

భ్రాత ! ర్యదీదం పరిదృశ్యతే జగ
న్మాయైవ సర్వం పరిహృత్య చేతసా,
మద్భావనాభావితశుద్ధమాన స
స్సుఖీ భ వానందమయో నిరామయః. ౬౦

య స్సేవతే మా మగుణం గుణా త్పరం
హృదా కదా వా యదివా గుణాత్మకమ్,
సోఽహం, స్వపాదాంచితరేణుభిః స్పృశ౯
పునాతి లోకత్రితయం యథా రవిః. ౬౧

ఇది, రహస్యము, శ్రుతిసారసంగ్రహము నైనది. దీనిని బాగుగా నిశ్చయించి, అత్యంతము ప్రియుడవు గావున నీకు నేను చెప్పితిని. దీనిని బాగుగా విచారించువాడు, పాతకములనుండి క్షణములో విముక్తు డగును. ౫౯

తమ్ముడా ! ఈ కనబడు జగ త్తంతయు మాయయే. దీనిని నీమనస్సుతో త్రోసివేసి, నాభావనచే పరిశుద్ధమైన మనస్సుతో, ఆనందమయుడవై, నిరామయుడవై, సుఖము నొందుము. ౬౦

అగుణుడను, గుణాతీతుడను, గుణాత్మకుడను, నగు నన్ను ఎన్నడేని, ఏమాత్రమేని, మనస్సున నిలిపి కొలుచునాతడు, నిజముగా నాస్వరూపమే. ఆతడు, తన చరణ పరాగముల స్పర్శమున, సూర్యుడువలె, లోకత్రయమును పవిత్రీకరించును.

విజ్ఞాన మేత దఖిలం శ్రుతిసార మేకం
వేదాంతవేద్యచరణేన మయైవ గీతమ్,
యః శ్రద్ధయా పరిపఠే ద్గురుభక్తియుక్తో
మద్రూప మేతి యది మద్వచనేషు భక్తిః. ౬౨

ఇతి శ్రీమదధ్యాత్మరామాయణే ఉమామహేశ్వరసంవాదే
ఉత్తరకాండే శ్రీరామగీతా నామ పంచమః సర్గః.

ఇది, సమస్తశ్రుతి సారభూత మైన 'ఉత్తమ విజ్ఞానము. వేదాంతవేద్యచరణుడ నైన నేను, నీ కిది బోధించినాను. గురుభక్తి కలిగి, ఎవడు దీనిని పఠించునో, వాడు, నాపలుకులయందు భక్తి కలవా డగునేని, నారూపమునే పొందును. ౬౨

ఇది, శ్రీమ దుమామహేశ్వర సంవాదరూప మగు అధ్యాత్మ
రామాయణమున ఉత్తరకాండమున శ్రీరామగీత
యను నైదవ సర్గము.

౯ యమ గీత

విష్ణుతత్త్వప్రతిపాదకము లైన పురాణములకు మూలము శిరోభూతము నగు విష్ణుపురాణమున యమగీత వర్ణింపబడినది. ఇది, పరాశర మైత్రేయ సంవాద రూపమున నున్నది.

సప్తద్వీపములు, సప్తపాతాళములు, సప్తలోకములు, మున్నగున వన్నియు బ్రహ్మాండములో నిమిడి యున్నవి ఇవి యన్నియు స్థూల, స్థూలతర, స్థూలతమ, సూక్ష్మ, సూక్ష్మతర, సూక్ష్మతమ, జీవజాలములతో నిండి యున్నవి. ఈ యావద్బ్రహ్మాండ భాండమున కర్మబంధములతో బంధింపబడని జీవులు లేని స్థానము, నలుసంతేనియు గానరాదు. తమయాయువు పూర్తి యైన పిమ్మట, ఈ సమస్త జీవులు, యమునిబారి బడి, ఆయన విధించు యాతనల ననుభవింపవలసి యుండును. అవి యన్నియు ఘోర ఘోర నారకములు. అవి వర్ణనాతీతములు, అతిభయంకరములు. వానియందు జీవు లనుభవించు యాతనలు, ఘోరాతిఘోరములు. అట్టి నరకములబారి బడక, జీవుడు, పుణ్యాలోకములకు బోవలె ననిన, నరకద్వారము లగు పాపకర్మములను వదలి, పుణ్యాకర్మముల నాచరింపవలెను అట్టి పుణ్యాకర్మముల స్వరూప స్వభావములనే, ఈ యమగీత యను పేర పరాశరమహర్షి, జిజ్ఞాసువై తన్నడిగిన మైత్రేయునకు, యముడు స్వయముగా తనకింకరులకు ఆదేశించినక్రమమున వివరించెను.

దీని ననుదినము పారాయణవిధానమున మననము చేయువారు, పాప దూరులై, పుణ్యమూర్తు లగుదురు.

కాళింగు డగు బ్రాహ్మణుడు తనకు బోధించిన క్రమమును, భీష్ముడు నకులున కిట్లు బోధించె నని యుపక్రమించి, పరాశరుడు, మైత్రేయున కీ క్రమమున బోధించెను.

మైత్రేయ ఉవాచ

యథావ త్కథితం సర్వం యత్ పృష్టోఽసి మయా గురో!
శ్రోతు మిచ్ఛా మ్యహం త్వేకం తద్భవాన్ ప్రబ్రవీతు మే. ౧

సప్త ద్వీపాని పాతాలవిధయ శ్చ మహామునే!
సప్త లోకాశ్చ యేఽన్తస్సః బ్రహ్మాండస్యాస్య సర్వతః. ౨

స్థూలై స్సూక్ష్మై స్తథా సూక్ష్మ సూక్ష్మాత్ సూక్ష్మతరై స్తథా,
స్థూలాత్ స్థూలతరై శ్చైవ సర్వం ప్రాణిభి రావృతమ్. ౩

అంగుల స్యాష్టభాగోఽపి న సోఽస్తి మునిసత్తమ!
న సన్తి ప్రాణినో యత్ర కర్మబంధనిబంధనాః. ౪

మైత్రేయు డనెను

గురూ! నే నడిగినది యెల్ల జెప్పినాడవు. ఇంక నొకటి విన గోరుచున్నాను. అది నీవు చెప్పుము. ౧

మహామునీ! సప్తద్వీపములు, పాతాలములు, సప్తలోకములు, బ్రహ్మాండములో నున్న యివి యన్నియు— ౨

స్థూలములు, సూక్ష్మములు, సూక్ష్మసూక్ష్మములు, సూక్ష్మతరములు, స్థూలతరములు నైన ప్రాణులచే నావరింప బడి యున్నవి. ౩

మునిసత్తమా! కర్మబంధనిబంధనము లైన ప్రాణులు లేని ప్రదేశము, అంగుళములో నెనిమిదవ వం తైనను లేదుగదా! ౪

సర్వే చైతే వశం యాన్తి యమస్య భగవన్! కిల,
ఆయుషోఽన్తే తథా యాన్తి యాతనా స్తత్ప్రచోదితాః. ౫

యాతనాభ్యః పరిభ్రష్టా దేవాద్యా స్వథ యోనిషు,
జంతవః పరివర్తంతే శాస్త్రాణా మేష నిర్ణయః. ౬

సోఽహ మిచ్ఛామి త చ్ఛ్రోతుం యమస్య వశవర్తినః,
న భవన్తి నరా యేన తత్కర్మ కథయస్వ మే. ౭

పరాశర ఉవాచ

అయ మేవ మునే! ప్రశ్నో నకులేన మహాత్మనా,
పృష్టః పితామహః ప్రాహ భీష్మో య త్త చ్ఛృణుష్వ మే. ౮

ఈ ప్రాణు లన్నియు, యమునకు లోబడి యుండి, ఆయువు ముగిసినవెనుక తత్ప్రచోదితములైన ఆయా యాతనలను బొందుచుండును; ౫

అట్లు యాతనలను గుడిచి, పిదప దేవాదియోనులయందు మరల బుట్టుచు, జీవులు పరిభ్రమించు చుండును; అని శాస్త్రముల నిర్ణయము. ౬

అందువలన, ఏది యొనరించిన, మానవులు యమునిబారి బడరో, దానిని నేను విన గోరుచున్నాము, సెల విమ్ము. ౭

పరాశరుడు చెప్పెను

మైత్రేయా! నకులుడు ఇదే ప్రశ్నము నడుగగా, పితామహు డగు భీష్ముడు నొడివెను. దానిని నేను చెప్పెదను. వినుము. ౮

భీష్మ ఉవాచ

పురా మమాగతో వత్స! సఖా కాలింగకో ద్విజః,
స మా మువాచ పృష్టో వై మయా జాతిస్మరో మునిః. ౯

తేనాఖ్యాత మిదం సర్వ మిత్థం చైత ద్భవిష్యతి,
తథా చ త దభూ ద్వత్స! యథోక్తం తేన ధీమతా. ౧౦

స పృష్ట శ్చ మయా భూయః శ్రద్దధానేన వై ద్విజః,
య ద్య దాహ న త ద్దృష్ట మన్యథా హి మయా క్వచిత్. ౧౧

ఏకదా తు మయా పృష్ట మేత ద్య ద్భవతోదితమ్,
ప్రాహ కాలింగకో విప్రః స్మృత్వా తస్య మునే ర్వచః. ౧౨

భీష్ముడు చెప్పెను

వత్సా! సకులా! పూర్వము, నా స్నేహితుడు కలింగ దేశపు బ్రాహ్మణు డొకడు, నాదగ్గఱకు వచ్చి, తా నడుగగా జాతిస్మరు డను ముని తనకు జెప్పినా డని నాకు కొన్ని విషయములను జెప్పెను. ౯

ఆ బుద్ధిశాలి చెప్పిన మాట లన్నియు, అచ్చుగా యథార్థములుగా నాకు తోచినవి. ౧౦

అందువలన నేను మఱింత శ్రద్ధ బూని, అడిగితిని. అపుడాయన చెప్పిన మాటలకు విరుద్ధముగా నా కింతవఱకు గనబడుట లేదు. ౧౧

ఒకనాడు, నేను, నీ వడిగిన విషయమునే అడిగితిని. అపుడా కాలింగుడు, ఆ జాతిస్మరునివాక్యములను స్మరించి, ఇట్లు చెప్పెను. ౧౨

కాళింగ ఉవాచ

జాతిస్మరేణ కథితో రహస్యః పరమో మమ,
యమకింకరయో ర్యోఽభూ త్సంవాద స్తం బ్రవీమి తే. ౧౩

స్వపురుష మభివీక్ష్య పాశహస్తం
వదతి యమః కిల తస్య కర్ణమూలే,
పరిహర మధుసూదనప్రపన్నా
న్ప్రభు రహ మన్యనృణా మవైష్ణవానామ్. ౧౪

అహ మమరవరార్చితేన ధాత్రా
యమ ఇతి లోకహితాహితే నియుక్తః,
హరిగురువశగోఽస్మి న స్వతంత్రః
ప్రభవతి సంయమనే మమాపి విష్ణుః. ౧౫

కాళింగుడు చెప్పెను

జాతిస్మరుడు, నా కొక పరమరహస్యమును జెప్పినాడు. అది, యమునకు కింకరులకు జరిగిన సంవాదము. అది నీకు జెప్పుచున్నాను. వినుము. ౧౩

పాశహస్తుడై నిలిచిన తన కింకరుని జూచి యముడు, వానిచెవిలో నిట్లు చెప్పెను—ఓయీ! నీవు మధుసూదనుని శరణు పొందినవారి జోలికి బోకుము. నేను విష్ణుభక్తులు కాని యితరులకు మాత్రమే ప్రభుడను. ౧౪

అమరార్చితుడగు బ్రహ్మ, నన్ను, లోకముల పుణ్యపాపములను విచారించుటకు యముడను పేర నియోగించెను. నేను, నిఖిలగురు వగు హరికి లోబడి యుండువాడను గాని, స్వతంత్రుడను గాను. శ్రీమహావిష్ణువు నన్నుగూడ నియమింపగలడు. ౧౫

కటక ముకుట కర్ణికాది భేదైః
కనక మభేద మపీష్యతే యథైకమ్,
సుర పశు మనుజాతి కల్పనాభి
ర్హరి రఖిలాభి రుదీర్యతే తథైకః. ౧౬

క్షితితల పరిమాణవో౽నిలాంతే
పున రుపయాంతి యథైకతాం ధరిత్ర్యాః,
సుర పశు మనుజాదయ స్తథాంతే
గుణకలుషేణ సనాతనేన తేన. ౧౭

హరి మమరవరార్చితాంఘ్రిపద్మం
ప్రణమతి యః పరమార్థతో హి మర్త్యః,
త మపగతసమస్తపాపబంధం
వ్రజ పరిహృత్య యథా౽గ్ని మాజ్యసిక్తమ్. ౧౮

బంగారము ఒక్కటియే యయ్యు, కటక ముకుటాది భేదములచే నానావిధములుగా భాసించునట్లు, హరి ఒక్కడే యయ్యు, సుర పశు మనుజాది కల్పనలతో నానాత్వమున భాసించుచున్నాడు. ౧౬

గాలికి రేగిన యూపరమాణువులు, గాలి యడగినవెంటనే భూమిలో నొకటిగా కలిసిపోవునట్లు, గుణవికారములతో నుద్భవించిన సుర పశు మనుజాదులు, అంతమున మరల సనాతనుడగు నా హరియందే యొకటిగా లీనమై పోవును. ౧౭

సురార్చిత పాద పద్ముడగు శ్రీహరిని పరమార్థముతో నమస్కరించుచు, సమస్తబంధముల నెడసి, ఆజ్యాభిషిక్తమైన అగ్నిహోత్రమువలె వెలుగు మహనీయునిదగ్గఱకు నీవు పోకుము.

ఇతి యమవచనం నిశమ్య పాశీ
యమపురుష స్త మువాచ ధర్మరాజమ్,
కథయ మమ విభో! సమస్తధాతు
ర్భవతి హరేః ఖలు యాదృశోఽస్య భక్తః. ౧౯

యమ ఉవాచ

న చలతి నిజవర్ణధర్మతో యః
సమమతి రాత్మసుహృద్విపక్షపక్షే,
న హరతి న చ హన్తి కించి దుచ్చైః
సితమనసం త మవేహి విష్ణుభక్తమ్. ౨౦

కలికలుష మలేన యస్య నాత్మా
విమలమతే ర్మలినీకృత స్త మేనమ్,

అని యముడు వచింపగా విని, పాశధారి యగు కింకరుడు, యమధర్మరాజు నిట్లని యడిగెను— దేవ! సమస్తధాత యగు శ్రీహరికి భక్తు డగువాడు ఎట్లుండునో, నా కెఱిగింపుము. ౧౯

యముడు చెప్పెను

నిజవర్ణధర్మమునుండి చలింపనివాడు, శత్రుమిత్రులయెడ సమబుద్ధిగలవాడు, ఇతరులద్రవ్యము నపహరింపనివాడు, ఏ కొంచెమేని హింస చేయనివాడు, నిర్మల మైన మనస్సు కలవాడు, విష్ణుభక్తు డని తెలిసికొనుము. ౨౦

విమలమతి యైన యెవనియాత్మ, కలికలుషముచే మలినితము గాదో, ఎవడు జనార్దనుని మనస్సున నిలిపికొని యుండునో ఆతడు శ్రీహరి కత్యంతము భక్తు డని తెలిసికొనుము. ౨౧

మనసి కృతజనార్దనం మనుష్యం
సతత మవేహి హరే రతీవ భక్తమ్. ౨౧

కనక మపి రహ స్యవేక్ష్య బుద్ధ్యా
తృణ మివ య స్సముపైతి వై పరస్వమ్,
భవతి చ భగవ త్యనన్యచేతాః
పురుషవరం త మవేహి విష్ణుభక్తమ్. ౨౨

స్ఫటికగిరిశిలామలః క్వ విష్ణు?
ర్మనసి నృణాం క్వ చ మత్సరాదిదోషః,
న హి తుహినమయూఖరశ్మిపుంజే
భవతి హుతాశనదీప్తిజః ప్రతాపః. ౨౩

విమలమతి రమత్సరః ప్రశాంతః
శుచిచరితోఽఖిలసత్త్వమిత్రభూతః,

బంగారమే యగుగాక, ఇతరులసొమ్ము జను లెవ్వరు లేనితావున కనబడినను, మట్టివలె జూచువాడును, అనన్యచిత్తమున భగవానుని గొలుచువాడును, నగు పురుషవరుడు విష్ణుభక్తుడని తెలిసికొనుము. ౨౨

స్ఫటికగిరిశిలవలె స్వచ్ఛమైన శ్రీహరి యెక్కడ? మత్సరాది దోష కలుషితమైన మనుజులమన స్సెక్కడ? (ఈ రెంటికి సంయోగ మెట్లు ఘటిల్లును?) హిమకరునికిరణములలో అగ్నిహోత్రునిజ్వాలల వేడి యుండదుగదా? ౨౩

విమల మైన బుద్ధి గలవాడు, మత్సరరహితుడు, ప్రశాంతుడు, పవిత్రచరిత్రుడు, అఖిలభూత హితరతుడు, ప్రియములై హితములైన పలుకులు పలుకువాడు, అభిమానము మాయ

ప్రియహితవచనో౽స్తమానమాయో
వసతి సదా హృది తస్య వాసుదేవః. ౨౪

వసతి హృది సనాతనే చ తస్మిన్
భవతి పుమాన్ జగతో౽స్య సౌమ్యరూపః,
క్షితిరస మతిరమ్య మాత్మనో౽ంతః
కథయతి చారుతయైవ శాలపోతః. ౨౫

యమనియమవిధూతకల్మషాణా
మనుదిన మచ్యుతసక్తమానసానామ్,
అపగతమదమానమత్సరాణాం
త్యజ భట! దూరతరేణ మానవానామ్. ౨౬

హృది యది భగవా ననాది రాస్తే
హరి రసిశంఖగదాధరో౽వ్యయాత్మా,

లేనివాడు, నగు వానిహృదయమునందు సదా వాసుదేవుడు వసించును. ౨౪

సనాతను డగు శ్రీహరి తనయందు నిలువగానే, ఆతడు, సమస్త జగత్తునకు సౌమ్యస్వరూపుడుగా నగును. నవనవలాడు సాలవృక్షము, తనసౌందర్యముతోడనే, తనలో నున్న మధుర పార్థివరసమును ప్రకటించునుగదా! ౨౫

యమనియమములతో గలుషముల నడంచుకొని, అను దినము అచ్యుతాసక్తచిత్తులై, మద మాన మత్సరాదికము లుడిగిన మానవశ్రేష్ఠులకు మీరు దూరముగా నుండుడు. ౨౬

త దఘ మఘనిఘాతక ర్తృభిన్నం
భవతి కథం సతి చాంధకార మర్కే ? ౨౭

హరతి పరధనం నిహంతి జంతూన్
వదతి తథాఽనృతనిష్ఠురాణి యశ్చ,
అశుభజనితదుర్మదస్య పుంసః
కలుషమతే ర్హృది తస్య నాఽస్త్యనంతః. ౨౮

న సహతి పరసంపదం వినిందాం
కలుషమతిః కురుతే సతా మసాధుః,
న యజతి న దదాతి యశ్చ సంతం
మనసి న తస్య జనార్దనోఽధమస్య. ౨౯

అనాది యగు భగవానుడు, హృదయమున నిలిచెనేని, సకలపాపహారు డగు శ్రీహరిప్రభావమున, ఆతనిపాపము లన్నియు పటాపంచ లగును. సూర్యు డుదయించినవెనుక చీకటియుండునా?

పరధనములను హరించుచు, ప్రాణులను హింసించుచు, అనృతములను నిష్ఠురములను బలుకుచు, మహాపాపమువలన సంభవించిన దుర్మదముతో నిండి, కలుషాత్ము డైనవాని హృదయములో శ్రీహరి లే డని యెఱుగుము. ౨౮

పరసంపదలను సహింపక, పరులను నిందించుచు, దుష్టుడై సాధువులకు అపకారము నాచరించుచు, తనకు గలదానిని యజింపక, దాన మీక, యుండు కుటిలునిమనస్సులో జనార్దనుడు లే డని తెలిసికొనుము. ౨౯

పరమసుహృది బాంధవే కలత్రే
సుత తనయా పితృ మాతృ భృత్యవర్గే,
శఠమతి రుపయాతి యోఽర్థతృష్ణాం
త మధమచేష్ట మవేహి నాఽస్య భక్తమ్. ౩౦

అశుభమతి రసత్ప్రవృత్తిసక్త
స్సతత మనార్యకుశీలసంగమత్తః,
అనుదినకృతపాపబంధయుక్తః
పురుషపశు ర్న హి వాసుదేవభక్తః. ౩౧

సకల మిద మహం చ వాసుదేవః
పరమపుమాన్ పరమేశ్వర స్స ఏకః,
ఇతి మతి రచలా భవ త్యనంతే
హృదయగతే వ్రజ తా న్విహాయ దూరాత్. ౩౨

మిత్రులయందు, బంధువులయందు, కలత్రమునందు, సుతులయందు, సుతలయందు, తలిదండ్రులయందు, దయ లేక, శఠమతియై, ధనలోభమున వర్తిలు దుష్టచేష్టితుడు, శ్రీహరి భక్తుడు కాడని గుర్తింపుము. ౩౦

దుర్బుద్ధి, అసత్ప్రవృత్తిసక్తుడు, ఎల్లప్పుడు నీచపురుషులతో గూడి మదించినవాడు, అనుదినము పాపముల నాచరించువాడు, నగు పురుషపశువు వాసుదేవభక్తుడు కాడు. ౩౧

ఈ సమస్తము, నేను, పరమపురుషుడు పరమేశ్వరుడు నగు వాసుదేవుడు, నొక్కటియే, అను బుద్ధి, వాసుదేవుడు హృదయగతుడై నంతనే, నిరాఘాటముగా గలుగును. అట్టి మతి గలవారలకు నీవు దూరముగా బొమ్ము. ౩౨

కమలనయన ! వాసుదేవ ! విష్ణో !
ధరణిధరాఽచ్యుత ! శంఖచక్రపాణే !
భవ శరణ మితీరయంతి యే వై
త్యజ భట దూరతరేణ తా నపాపాన్. 33

వసతి మనసి యస్య సోఽవ్యయాత్మా
పురుషవరస్య న తస్య దృష్టిపాతే,
తవ గతి రథవా మమాస్తి చక్ర
ప్రతిహతవీర్యబలస్య సోఽన్యలోకః. 38

కాలింగ ఉవాచ

ఇతి నిజభటశాసనాయ దేవో
రవితనయస్య కిలాహ ధర్మరాజః,

కమలనయన! వాసుదేవ ! విష్ణూ ! ధరణిధర ! అచ్యుత ! శంఖచక్రపాణీ ! నీవే నాకు శరణ మగుము ! అని పలుకు పుణ్యాత్ములను, భటుడా ! నీవు దూరమున వదలివేయుము. 33

అవ్యయాత్ము డగు పరమపురుషు డెవనిచిత్తమున నిలుచునో, ఆమహనీయునిదృష్టి ప్రసరించునంతమేరకు, భగవానుని చక్రప్రభావమున స్వబలవీర్యములు నశించిపోవుటచేత, నీవుగాని, నేనుగాని, పోజాలము. అట్టి మహాత్ములు పోవు లోకములువేఱు.

కాలింగుడు చెప్పెను

ఇట్లు సూర్యసూను డగు ధర్మరాజు, తనభటుల నను శాసించుటకై చెప్పెను. దీనిని ఆ జాతిస్మరముని నాకు జెప్పి నాడు. నేను దానిని నీకు జెప్పినాను. 3౫

మమ కథిత మిదం చ తేన తుభ్యం
కురువర ! సమ్య గిదం మయాపి చోక్తమ్. ౩౫

భీష్మ ఉవాచ

నకులైత న్మమాఖ్యాతం పూర్వం తేన ద్విజన్మనా,
కలింగదేశా దభ్యేత్య ప్రీతేన సుమహాత్మనా. ౩౬

మయాఽప్యేత ద్యథాన్యాయం సమ్య గ్వత్స ! తవోదితమ్,
యథా విష్ణు మృతే నాన్యత్ త్రాణం సంసారసాగరే. ౩౭

కింకరాః పాశదండాశ్చ న యమో న చ యాతనాః,
సమర్థా స్తస్య యస్యాత్మా కేశవాలంబన స్సదా. ౩౮

భీష్ముడు చెప్పెను

నకులుడా ! కలింగదేశమునుండి వచ్చిన ఆ బ్రాహ్మణోత్తముడు, పరమప్రీతితో మున్ను నా కిది చెప్పెను. ౩౬

దానిని నీకు నేను ఉన్న దున్నట్లు చెప్పినాను. విష్ణువు వినా, ఈ సంసారసాగరములో మఱొక రక్షకుడు లేడు. ౩౭

పాశహస్తు లగు యమకింకరులు గాని, యముడుగాని, యమయాతనలుగాని, నిరంతర భగవత్పరాయణ మగు మనస్సు గలవానికి, ఎట్టి భంగమును దెచ్చిపెట్టలేవు. ౩౮

పరాశర ఉవాచ

ఏత న్మునే! సమాఖ్యాతం గీతం వైవస్వతేన యత్,
త్వత్ప్రశ్నానుగతం సమ్యక్ కి మన్య చ్ఛ్రోతు మిచ్ఛసి? ౩౮

ఇతి శ్రీవిష్ణుపురాణే తృతీయేఽంశే
యమగీతం నామ సప్తమోఽధ్యాయః.

పరాశరుడు చెప్పెను

మైత్రేయా! నీప్రశ్న ననుసరించి, వైవస్వతుడు స్వయముగా చెప్పిన గీతలను నీకు జెప్పినాను. ఇం కేమి విన గోరుచున్నావు? ౩౯

ఇది శ్రీవిష్ణుపురాణమున తృతీయాంశమున
యమగీత మను సప్తమాధ్యాయము.

౧౦ వేణుగీత

వేణుగీత శ్రీమద్భాగవతమున దశమస్కంధము ఇరువదియొకటవ యధ్యాయమున నిబద్ధము. ఇందు, శ్రీకృష్ణుడు శరద్రాత్రిసమయమున పండువెన్నెలలో బృందావనమున వేణుగానము నొనరింపగా విని, గోపికలు పరమనిర్వృతలై, తత్పరాయణతతో తాము పరస్పరము వర్ణించుకొనిన విధము గీతమై యున్నది. ప్రజ్ఞు లగువా రీవేణుగీత వర్ణనమున నద్భుత మైన అంతరార్థము గల దని భావింతురు. యథార్థమునకు శ్రీకృష్ణుని వేణుగానము ఉపనిషద్గానమే గాని లౌకికమొండు గా దని పలువుర మతము ఏది యెటు లైనను ఇది, శ్రీకృష్ణకథలలో పరమ రమణీయమైన ఘట్టము. గోపికల భక్తినిర్భరత్వము, సర్వాత్మనా తత్పరాయణత్వము, ఇందు స్పష్టముగా గోచరించును.

శ్రీ శుక ఉవాచ

ఇత్థం శరత్స్వచ్ఛజలం పద్మాకరసుగంధినా,
న్యవిశ ద్వాయునోపేతం సగోగోపాలకోఽచ్యుతః. ౧

కుసుమిత వనరాజి శుష్మి భృంగ
ద్విజకుల ఘుష్ట సరస్సరి న్మహీధ్రమ్,
యదుపతి రవగాహ్య చారయన్ గా
స్సహపశుబాలబల శ్చుకూజ వేణుమ్. ౨

తద్ వ్రజస్త్రియ ఆశ్రుత్య వేణుగీతం స్మరోదయమ్,
కాశ్చిత్పరోక్షం కృష్ణస్య స్వసఖీభ్యోఽన్వవర్ణయన్. 3

శ్రీశుకుడు చెప్పెను

ఇట్లు గోవులతోడను గోపాలకులతోడను గూడి శ్రీకృష్ణుడు శరత్కాలమున స్వచ్ఛమైన జలము గలిగి, పద్మ సరస్సులలోని సుగంధములను మోచికొని వచ్చు వాయువులతో నిండిన బృందావనమున ప్రవేశించెను. ౧

పూవులు దొడిగి మనోహరములైన వనసమూహములపై మదించి సంచరించు తుమ్మెదలతో పక్షులతో నిండిన సరస్సులు, సరిత్తులు, మహీధరములు గలిగిన ఆ వనమున గోపాలకులతో బలరామునితో ప్రవేశించి శ్రీకృష్ణుడు గోవులను మేపుచు వేణుగానము నొనరించెను. ౨

మన్మథోద్దీపక మైన ఆ వేణుగానము నాలకించి వ్రజాంగనలు కొందఱు కృష్ణునిపరోక్షమున తమ సఖురాండ్ర కిట్లు వర్ణించి తెలుప మొదలిడిరి. 3

తద్వర్ణయితు మారబ్ధాః స్మరంత్యః కృష్ణచేష్టితమ్,
నాశకన్ స్మరవేగేన విక్షిప్తమనసో నృప ! ౪

బర్హాపీడం నటవరవపుః కర్ణయోః కర్ణికారం
బిభ్రద్వాసః కనకకపిశం వైజయంతీం చ మాలామ్,
రంధ్రాన్ వేణో రధరసుధయా పూరయన్ గోపబృందైః
బృందారణ్యం స్వపదరమణం ప్రావిశ ద్గీతకీర్తిః. ౫

ఇతి వేణురవం రాజన్ ! సర్వభూతమనోహరమ్,
శ్రుత్వా వ్రజస్త్రియ స్సర్వా వర్ణయంత్యోఽభిరేమిరే. ౬

పరీక్షిన్మహారాజా ! శ్రీకృష్ణుని లీలావిచేష్టితములను దల పోసి ఆ వేణుగానమును వర్ణింపదొరకొని ఆ వ్రజాంగనలు వ్యాకులచిత్తలై మన్మథోద్వేగవశమున తమ్ము దాము సంబాళ్ళించుకొన నేరరైరి. ౪

నెమలిఫించమును తలపై దాల్చి చెవులలో కర్ణికార కుసుమము నలంకరించుకొని, బంగారమువలె కపిశవర్ణమైన పచ్చని పట్టుదువ్వలువ దాల్చి, వైజయంతీ మాలా సమలంకృతుడై, వేయేల ? ఉత్తమనటుని వేషమును వేసికొనినట్లు మనోహరుడై యొప్పుచు ఉపనిషద్గీతకీర్తి యగు నా శ్రీకృష్ణుడు తన అధర సుధారసముతో వేణురంధ్రములను బూరించుచు, నిజపదలాంఛనములతో నలంకరింపబడి పవిత్రీకరింపబడిన బృందారణ్యమును గోపాలకసమూహములతోగూడ బ్రవేశించెను. ౫

పరీక్షిన్మహారాజా ! ఇట్లు సర్వభూతమనోహరముగా మొరయింపబడిన ఆ వేణురవమును విని వ్రజాంగన లెల్లరు పర స్పరము వర్ణించుకొని చెప్పుకొనుచు పరమానందము నొందుచు,

గోప్య ఊచుః

అక్షణ్వతాం ఫల మిదం న పరం విదామః
సఖ్యః! పశూననువివేశయతో ర్వయస్యైః,
వక్త్రం వ్రజేశసుతయో రనువేణుజుష్టం
యై స్తై ర్నిపీత మనురక్తకటాక్షమోక్షమ్. ౭

చూత ప్రవాళ బర్హ స్తబ కోత్పలాబ్జ
మాలానుపృక్త పరిధాన విచిత్రవేషౌ,
మధ్యే విరేజతు రలం పశుపాలగోష్ఠ్యాం
రంగే యథా నటవరౌ క్వ చ గాయమానౌ. ౮

వివశలై శ్రీకృష్ణతాదాత్మ్యమున నొండొరులను గౌగిలించు కొనుచు మహానిర్వృతి నొందిరి. ౬

గోపిక లనిరి

ఓ చెలులారా! కన్నులు గలవారి కిదియే ఫలము గాని, వేఱొండు గానము. అది యేమన— తను స్నేహితులతో గూడ గోవులను బృందావనమున దోలుకొనిపోవుచు నున్న వ్రజనాథకుమారు లగు ఆ బలరామకృష్ణుల, వేణువును పూరించుచు, స్నేహస్నిగ్ధములైన మధురకటాక్షములను బఱపుచు నున్న ఆ సుందరవక్త్రబింబమును తమ నేత్రపుటములతో గ్రోలుటయే సుమా. అట్లు గ్రోలినవారి కన్నులే సఫలములు. ౭

లేలేత మావియివుళ్ళు, నెమలియీకలు, కలువపూలు, తామరపూలు కలిపి గ్రుచ్చిన దండలు ధరించి, చక్కని పట్టు ఉత్తరీయములను వైచికొని, విచిత్రములైన వేషములతో నొప్పారుచు, ఆ బలరామ కృష్ణు లిరువురు, గానము చేయుచు,

గోప్యః ! కి మాచర దయం కుశలం స్మ వేణు
ర్దామోదరాధరసుధా మపి గోపిభోగ్యామ్,
భుంక్తే స్వయం య దవశిష్టరసం హ్రదిన్యో
హృష్య త్త్వచోఽశ్రు ముముచు స్తరవో యథార్యాః.

బృందావనం సఖి ! భువో వితనోతి కీర్తిం
య ద్దేవకీసుతపదాంబుజలబ్ధలక్ష్మి,

గోపాలకసమూహాములనడుమ రంగస్థలమున నుత్తమనటులువలె మిక్కిలి వెలుగొందిరి. ఆహా ! ౮

ఓ గోపికలారా ! ఈ వేణువు ఏమి మహాపుణ్యము నొనరించుకొని యున్నది ? ఇది కేవలము తత్పరాయణలమైన మన గోపికలకే అనుభవింపదగిన దామోదరాధరసుధారసమును స్వయముగా ఆపూర్ణముగా అనుభవించుచున్నది. అది అనుభవిం. పగా మిగిలిన రసమును, ఆ వేణువును తమ జలములతో బెంచిన ఈ సెలయేళ్ళు అనుభవించి వికసించిన కమలవనముల వ్యాజమున రోమాంచములను నించుచున్నవి. తమవంశమున బుట్టిన యీ వేణువును జూచి వృక్షములు కులవృద్ధులు వలె ఆనందాతిశయమున నుబ్బిపోవుచున్న త్వగ్విశేషములతో బాష్పములను విడుచుచున్నవి. ౯

సఖి ! ఈ బృందావనము దేవకీసుతుని పదారవిందచిహ్నములతో నత్యంతశోభ గడించి పరమపవిత్రమై భూలోకమునకు అసమానమైన కీర్తి దెచ్చి విస్తరింపజేయుచున్నది. ఆ గోవిందుని వేణుగానమును విని, ఆ శ్రీకృష్ణుని మందగర్జితముతోడి నీలమేఘమునుగా దలపోసి, మత్తమయూరములు గుంపులు గుంపులై

గోవిందవేణు మను మత్తమయూరనృత్తం
ప్రేక్ష్యాద్రిసా న్వపరతాన్యసము స్తసత్త్వమ్. ౧౦

ధన్యాః స్మ మూఢమతయోఽపి హరిణ్య ఏతా
యా నందనందన ముపాత్తవిచిత్రవేషమ్,
ఆకర్ణ్య వేణురణితం చ సకృష్ణసారాః
పూజాం దధు ర్విరచితాం ప్రణయావలోకైః. ౧౧

కృష్ణం నిరీక్ష్య వనితోత్సవరూపశీలం
శ్రుత్వా చ తత్క్వణితవేణువిచిత్రగీతమ్,

ఆనందతాండవము నొనరించుచున్నవి. ఆ మయూరనాట్యము నవలోకించి, ముగ్ధములై యితరవ్యాపారములు మాని తదేకాయత్తములై, సమస్త వనసత్త్వ సముదాయములు అల్లదే ఆ అద్రిసానువున బొమ్మలువలె నిలిచిపోయినవి. ౧౦

ఆహా! అత్యంతము మూఢమతు లయ్యు నీ హరిణాంగనలు మిక్కిలి ధన్యతను గడించుకొనినని సుమా. ఎందువలననన— ఇవి విచిత్ర వేష విశేష సంశోభితుడైన నందనందనుని కన్నార గాంచియు, మనోహరమైన యాతని వేణుగానమును చెవులార నాలకించియు తమ వల్లభులగు కృష్ణసారములతోగూడ ప్రణయభరావలోకనములతో నాతనిని బూజించుచున్నవి. ౧౧

యువతీమనోహర రూప శీల శ్రీసుందరు డగు వ్రజసుందరుని గనియు, అతని విచిత్రవేణుగీతమును వినియు, దేవకాంతలు విమానములలో వచ్చి నిలిచి, మన్మథోద్వేగవశమున సత్త్వములు తూలి, నీవి విడిపోవుటయు నెఱుగక కొప్పులలోని,

దేవ్యో విమానగతయః స్మరనున్నసారా
భ్రశ్యత్ప్రసూనకబరా ముముహు ర్వినీవ్యః. ౧౨

గావ శ్చ కృష్ణముఖనిర్గతవేణుగీత
పీయూష ముత్తభితకర్ణపుటైః పిబంత్యః,
శాబాః స్నుతస్తనపయఃకబళా స్మ తస్థు
ర్గోవింద మాత్మని దృశాశ్రుకళా స్స్పృశంత్యః. ౧౩

ప్రాయో బతాంబ! మునయో విహగా వనేఽస్మిన్
కృష్ణేక్షితం తదుదితం కలవేణుగీతమ్,

పూవులు రాలిపో దల యూచుచు మోహపరవశలై పోవుచున్నారు. ౧౨

ఆహా! ఆ గోవులయు గోవత్సములయు భాగ్యము నేమని చెప్పవలె? ఆగోవులు శ్రీకృష్ణముఖనిర్గతమైన వేణుగీతామృతమును ఎత్తి నిక్కించి పట్టిన కర్ణపుటములతో గ్రోలుచున్నవి. లేగలు తమతల్లులయొద్ద పాలు ద్రావబోవునంతలో నా నందనందనుని వేణుగీత రవము తమ చెవుల కందగా వెనువెంటనే తమ వ్యాపారములను మాని సెలవులనుండి పాలు, చిన్నిచిన్ని గడ్డివరకలు కాఱిపోగా, చెవులు రిక్కించి అట్లే నిలిచిపోయినవి. ఆహా! ఆ ఆవులును దూడలును చూపులద్వారమున ఆ శ్రీకృష్ణుని దమమనస్సులో నిడుకొని వానినే చూచుచు, ఆనందమున సన్నని అశ్రువులు రాల్చుచు నున్నవి. ౧౩

అమ్మా! ఈవనమునందలి ఈ పక్షు లన్నియు మునులు కాబోలు! ఆహా! అవి రుచిరములైన చిగురుటాకులతో మనోహరము లగు చెట్లకొమ్మలపై నెక్కి కూర్చుండి,

ఆరుహ్య యే ద్రుమభుజాన్ రుచిరప్రవాళాన్
శ్రుణ్వంతి మీలితదృశో విగతాన్యవాచః. ౧౪

నద్య స్తదా త దుపధార్య ముకుందగీత
మావ ర్తలక్షితమనోభవభగ్నవేగాః,
ఆలింగనస్థగిత మూర్మిభుజై ర్మురారే
ర్గృహ్ణంతి పాదయుగళం కమలోపహారాః. ౧౫

శ్రీకృష్ణునిచే గానింపబడిన ఆ మధురవేణుగీతమును, పరవశమున కన్నులు మూసి ఇతరవాక్కు లుడిగి, వినుచున్నవి. మహార్షులగువారు శ్రీకృష్ణభగవానుని దివ్యదర్శన మగునట్లు వేదోక్త కర్మఫలపరిత్యాగమున వేదద్రుమశాఖా సమారూఢులై రుచిర ప్రవాళస్థానీయములగు కర్మములనే ఆశ్రయించి సుఖవంతులై అన్య వాక్కులు విడిచి, శ్రీకృష్ణభగవద్గీతమునే ఆలకించు చుందురు గదా! ఈ పక్షులును అట్లే ఆచరించుచున్నవి సుమా. ౧౪

నదులు ఆ ముకుందుని మనోహర వేణుగీతమును విని సుళ్ళతో సూచింపబడిన మనోభవవికారమున వేగము కుంటు పడిపోగా పరవశత్వమున బడి, తరంగములనేటిటి భుజములతో కమలోపహారముల నర్పించుకొనుచు ముకుందుని పాదారవింద మును గాఢముగా తమకౌగిట మునిగిపోవునట్లు ఆలింగనము చేసికొనుచున్నవి. ఆహా! అవి యెంత వంకతతనమును నేర్చినవి? కమల అనగా లక్ష్మి యను బుద్ధి పొడమించుచు శ్రీకృష్ణునకు కమలము లర్పించి లక్ష్మీదేవిచే పొందదగిన తత్పాదారవింద పరిష్వంగమును తాము పొందుచున్నవి. ౧౫

దృష్ట్వా తపే వ్రజపశూన్ సహ రామగోపై
స్సంచారయంత మను వేణు ముదీరయంతమ్,
ప్రేమప్రవృద్ధ ఉదితః కుసుమావళీభి
స్సఖ్యు ర్వ్యధా త్స్వవపుషాంబుద ఆతపత్రమ్. ౧౬

పూర్ణాః పుళింద్య ఉరుగాయపదాబ్జరాగ
శ్రీకుంకుమేన దయితా స్తనమండితేన,
తద్దర్శనస్మరుజ స్తృణరూషితేన
లింపత్య ఆననకుచేషు జహు స్తదాధిమ్. ౧౭

హంతాఽయ మద్రి రబలా! హరిదాసవర్యో
య ద్రామకృష్ణచరణస్పర్శప్రమోదః,

బలరామునితో గోపాలురతో గూడి ఎండలో ఆవు లను దూడలను మేపుచు, కలవేణుగీతము నాలపించుచు బడలు చున్న ఆ శ్రీకృష్ణుని జూచి పరమప్రేమమున గరగిపోయి, మేఘుడు నల్లని రూపున తనకు సఖుడు కావున ఆశ్రీకృష్ణునిపై పూవులను బోలిన తుషారములతో ఆతపత్రము నేర్పఱిచెను. ౧౬

మొట్టమొదట తన ప్రియురాలగు లక్ష్మీదేవి స్తనతట ములపై నలంకరింపబడి, అనంతర మాయావిహారకేళీసమయముల శ్రీకృష్ణుని పాదారవిందముల నంక్రమించి, సంచరణవశమున తృణలతాదికములయందు సంసక్తమైన ఆ వాసుదేవపదారవింద రాగశ్రీకుంకుమమును గాంచినంతన స్మరసంతాపమునకు గుఱియై పుళిందసుందరులు వెనువెంటనే ఆ కుంకుమమును గొని తమ ముఖములయందును కుచములయందును ధరించి, ఆ యా తాప ములను బోగొట్టుకొనిరి. ఆహా! వా రెంత ధన్యలు! ౧౭

మానం తనోతి సహ గోగణయో స్తయో ర్యత్
పానీయ సూయవస కందర కందమూలైః. ౧౮

గా గోపకై రనువనం నయతో రుదార
వేణుస్వనైః కలపదై స్తనుభృత్సు సఖ్యః!
అస్పందనం గతిమతాం పులక స్తరూణాం
నిర్యోగపాశకృతలక్షణయో ర్విచిత్రమ్. ౧౯

ఓ గోపికలారా! ఈ అద్రిరాజు హరిదాసశేఖరుడు గాబోలు! ఆహా! ఈతడు బలరామకృష్ణుల చరణస్పర్శమున గలిగిన మహానందమున నుబ్బి మిట్టిపడుచు, గోగణసహితులగు ఆ బలరామకృష్ణులను తీయని పానీయములు మంచితృణములు కందరమందిరములు కందమూలములు యథోచితముగా సమర్పించి అతిథిసత్కారములతో గొలిచి సేవించుచున్నాడు. ౧౮

ఓ చెలులారా! గోపాలురతోగూడ వనములో గోవులను మేపుకొన దోలుకొనిపోవుచు నీ రామకృష్ణు లిరువురు ఆవులపలుపులు బందపుత్రాళ్లు సిగమారులు మున్నగు పరికరములను గొని విచిత్రములైన వేషములతో నతిమనోహరులై వేణువు లూదుచు నుండ, జంగమములయందు స్థావరముల ధర్మము అనగా వ్యాపారాంతరరహితత్వముతో నిశ్చలనిష్పందముగా నిలిచిపోవుటయు, స్థావరములయందు జంగమధర్మము అనగా వృక్షాదికములయందు పులకలు మున్నగునవియు గలుగుచున్నవి. ఆహా! పరమాశ్చర్యము! ౧౯

శ్రీ శుక ఉవాచ

ఏవంవిధా భగవతో యా బృందావనచారిణః,
వర్ణయంత్యో మిథో గోప్యః క్రీడా స్తన్మయతాం యయుః. ౨౦

ఇతి శ్రీమద్భాగవతే దశమస్కంధే వేణుగీతం
నామ ఏకవింశోఽధ్యాయః.

శ్రీశుకుడు చెప్పెను

ఇట్లు బృందావనసంచారియగు ఆ శ్రీకృష్ణభగవానుని క్రీడలను మారుమూరు పరస్పరము వర్ణించి చెప్పుకొనుచు, గోపికలు తన్మయత్వమును బొందిరి. ౨౦

ఇది శ్రీమద్భాగవతము దశమస్కంధమున వేణుగీత
మను ఇరువదియొకటవ అధ్యాయము.

౧౧ యుగళ గీత

ఈ యుగళగీత, శ్రీమద్భాగవతము దశమస్కంధమున ముప్పదియైదవ అధ్యాయరూపమున నున్నది. దీనినే గోపికా యుగళ గీత మని యందురు. గోపికలు శ్రీకృష్ణ గత వాక్కాయ మానసలై శ్రీకృష్ణపరాయణలై అత్యంతము నిరూఢమైన భక్తిభావముతో నుండిరి. వారు ఒక్కక్షణమేని శ్రీకృష్ణునకు దూరమై నిలువ నేరకుండిరి శ్రీకృష్ణుడు పగ లంతయు గోపాలురతో బలరామునితో గూడ గోవులను గోవత్సములను వనమునకు దోలుకొనిపోయి మేపుచు నుండువాడు. రాత్రులందుమాత్రము వ్రజములోనుండువాడు. అందువలన గోపికలు రాత్రి యంతయు శ్రీకృష్ణునిదగ్గఱనే యుండి అతనితోడి ఆటపాటలతో బ్రహ్మానందము ననుభవించెడివారు. పగటివేళ శ్రీకృష్ణుడు యమునా వనమునకు పోగానే గోపికలు అతని విరహమున బడి మహాంధకారములో బడి పోయినట్లే అయ్యెడివారు. అప్పుడు వారిబాధ చెప్ప నలవి గాకుండెడిది. అప్పుడు వా రందఱు నొకచో జేరి శ్రీకృష్ణుని దలపోసి, జంటలు జంటలుగా నయియు, ఒక రడుగుటయు, మఱొకరు సమాధానము చెప్పుటయు, ఒకతె కృష్ణుడుగా మఱొకతె గోపికగా నయియు, అనేక ప్రకారముల దినాంతము వఱకు కాలము వెళ్ళబుచ్చువారు. ఆఘట్టమును రమణీయముగా వేదవ్యాస భగవానుడీ గోపికాయుగళగీతాధ్యాయమున గ్రథించినాడు.

ఈ గీతమున రెండేసి రెండేసి శ్లోకములు కలిసి ఒక్కొక్క గీతముగా నేర్పడునట్లు కూర్పబడి యుండుటవలనను ఇది యుగళగీతముగా నభిహిత మగుచున్నది.

ఏకాంతభక్తు డగువాడు ఒక్కక్షణమైనను నిజరమణు డగు శ్రీహరి పదారవిందము నెడయ నిచ్చగింపడు. అట్టిది సంభవించినప్పు డాతడు పడు బాధ వర్ణనాతీతము. త్రికరణముల భగవత్పరాయణు డగువాని స్థితి నిజముగా నట్టిదియే యై యుండు నని ఈ యుగళగీతమునందలి పరమాశయము.

తద్విధమైన గోపికా యుగళశ్లోకానుగీతము ఏవంవిధముగా సాగుచున్నది—

శ్రీ శుక ఉవాచ

గోప్యః కృష్ణే వనం యాతే త మనుద్రుతచేతసః,
కృష్ణలీలాః ప్రగాయంత్యో నిన్యు ర్దుఃఖేన వాసరాన్. ౧

గోప్య ఊచుః

వామబాహుకృత వామకపోలో
వల్గితభ్రు రధరార్పితవేణుః,
కోమలాంగుళిభి రాశ్రితమార్గం
గోప్య ఈరయతి యత్ర ముకుందః. ౨

వ్యోమయానవనితాః సహ సిద్ధై
ర్విస్మితా స్త దుపధార్య సలజ్జాః,

శ్రీశుకుడు చెప్పెను

శ్రీకృష్ణుడు వనమున కేగగా, గోపికలు వానిని దలచి ద్రవించి దిగజారిన గుండెలతో అధీరలై, శ్రీకృష్ణలీలలనే గానము చేయుచు, పగళ్ళ నెట్లో మిక్కిలి కష్టమున గడపిరి. ౧

గోపిక లనిరి

ఓ గోపికలారా! వామకపోలమును వామబాహువుపై నూది, కనుబొమలు నటింప, వేణువును అధరముపై నిడుకొని, కోమలములై చిగురుటాకులను బోలిన వ్రేళ్ళతో తద్రంధముల నంటుచు ఆ నందనందనుడు వేణువు నూదుచున్నాడు. ౨

ఆకాశమార్గమున సిద్ధాంగనలు విమానములలో తమ పతు లగు సిద్ధులతో గలిసియుండియు శ్రీకృష్ణుని ఆ మోహన వేణుగీతమును విని లజ్జిలి, మన్మధునిబాణములకు గుఱియైన చిత్తములతో, దమచీరలు పట్టున ముడి వీడి సడలినను ఎఱుగక

కామమార్గణసమర్పితచిత్తాః
కశ్మలం యయు రపస్మృతనీవ్యః. ౩

హంత చిత్ర మబలాః శృణు తేదం
హారహాస ఉరసి స్థిరవిద్యుత్,
నందసూను రయ మార్త జనానాం
నర్మదో యర్హి కూజితవేణుః. ౪

బృందశో వ్రజవృషా మృగగావో
వేణువాద్యహృతచేతస ఆరాత్,
దంతదష్టకబళా ధృతకర్ణా
నిద్రితాలిఖితచిత్ర మివాసన్. ౫

కలతబడిరి. అట్టి త్రిభువనమోహనుడైన శ్రీకృష్ణునివిరహమును మే మెట్లు ఓర్వగలము ? ౩

ఓ యువతులారా! ఇది యెంతయు చిత్రముగా నున్నది. వినుడు. ముత్యాలహారమువలె స్వచ్ఛమైన తన మోహనస్మితము తనమెడలోని ముత్యాలహారములో బ్రతిఫలించుచుండగా, వక్షస్థలమున లక్ష్మీదేవి మెఱపుతీగవలె స్ఫురించుచునుండ, ఈ శ్రీకృష్ణుడు, ఆర్తు లగు జనుల కోకపాటి నర్మమును గలిగించుచు, వేణువును మోరయింప బూనినపుడు— ౪

వ్రజమునందలి వృషభములు, గోవులు, వనమునందలి మృగములు, దూడలు మున్నగున వన్నియు దూరమున నుండియే ఆ శ్రీకృష్ణునివేణుగానమును విని, తద్వశగములైన చిత్తములతో తమతమ వ్యాపారములు మాని, నమలుచున్న ఘాసకబళములను అట్లే దంతములనడుమ నిలిపివేసి, చెవులు రిక్కించి, నిలిచి,

బర్హిణ స్తబకధాతుపలాశై
ర్బద్ధమల్లపరిబర్హ విడంబః,
కర్హిచిత్సబల ఆలి స గోపై
ర్గాః సమాహ్వయతి యత్ర ముకుందః. ౬

తర్హి భగ్నగతయ స్సరితో వై
తత్పదాంబుజరజోనిలనీతమ్,
స్పృహయతీ ర్వయమివాబహుపుణ్యాః
ప్రేమవేపితభుజా స్తిమితాపః. ౭

అనుచరై స్సమనువర్ణితవీర్య
ఆదిపూరుష ఇవాచలభూతిః,

చిత్రములలోనిలిచి నిదురించుచున్నట్లు వ్రాయబడినవివలె నగును. ౫

ఓ సఖీ! నెమలిపింఛములతోడను గైరికాదిధాతువుల తోడను లేతలేతతలిరాకులతోడను అలంకరింపబడి, మల్లుర పరికరమును విడంబించుచు ఆ నందగోపకుమారుడు వెనుగొనుచున్న గోపాలురతోగూడ గోవులను బిలిచినపుడు— . ౬

నదులు తమతమ గతులు భగ్నములు కాగా, గాలివాలున వచ్చిన తత్పాదాంబుజరజోలేశము నభిలషించుచున్నవి వోలె మందభాగ్యలై, బహుపుణ్యములు గడించి యుండని మనమువలె, వానిని పొందనేరక, కేవలప్రేమకంపితతరంగభుజములతో నిశ్చలములైన నీటితో నిలిచి యున్నవి. ఇది చూడ మఱియు విచిత్రముసుమా! ౭

అచలమైన పరమైశ్వర్యముగలవాడైన ఆదిపూరుషు డగు నా శ్రీకృష్ణుడు తన యనుచరులు వర్ణించుచుండ వీర్యవిశేషములను

వనచరో గిరితటేషు చరంతీ
ర్వేణునాహ్వయతి గా స్స యదా హి. ౮

వనలతా స్తరవ ఆత్మని విష్ణుం
వ్యంజయంత్య ఇవ పుష్పఫలాఢ్యాః,
ప్రణతభారవిటపా మధుధారాః
ప్రేమహృష్టతనవో వవృషుః స్మ. ౯

దర్శనీయతిలకో వనమాలా
దివ్యగంధ తులసీ మధు మత్తైః,
అళికులై రలఘు గీత మభీష్ట
మాద్రియన్ యర్హి సంధితవేణుః. ౧౦

కీర్తించుచునుండ, బృందావనమున సంచరించుచు, గిరితటముల యందు ఘాసాదికములను మేయుచు జరించుచున్న గోవులను వేణుగీతములతో బిలిచినంతన__ ౮

వనలతలు, తరువులు పుష్పములతో ఫలములతో నిండి, బరువు లైన కొమ్మలతో వంగి, తమయందును గల విష్ణువును ప్రకాశపఱచుచున్నవిపోలె వెలుగొందుచు ప్రేమప్రహృష్టశరీరములతో మధురసధారలను వర్షించుచుండును. ౯

చూడ ముచ్చట గొలుపు విగ్రహముతో చూడదగిన కస్తూరీతిలకముతో మెఱయుచు భువనమోహనుడగు ఆశ్రీకృష్ణుడు తనమెడలోని వైజయంతీమాలయు తులసీమాలయు దివ్యపరిమళములతో మదించి బిగ్గరగా వంతలు వేయుచు పాడు తుమ్మెదల ఝుంకారములను సమ్మానించుచు మధురాధరమున వేణువునూది పాడ నారంభించినంతన__ ౧౦

సరసి సారస హంస విహంగా
శ్చారుగీతహృతచేతస ఏత్య,
హరి ముపాసత తే యతచిత్తా
హంత మీలితదృశో ధృతమౌనాః. ౧౧

సహబలః స్రగవతంసవిలాస
స్సానుషు క్షితిభృతో వ్రజదేవ్యః,
హర్షయన్ యర్హి వేణురవేణ
జాతహర్ష ఉపరంభతి విశ్వమ్. ౧౨

మహదతిక్రమవిశంకితచేతా
మందమంద మనుగర్జతి మేఘః,

సరస్సులలోని సారసములు హంసలు తదితర జలవిహంగములు అన్నియు ఆవేణుగీతమును విని తదపహృతచిత్తమున వెనువెంటనే అచ్చటనుండి బయలుదేఱి శ్రీహరి సమీపమున జేరి యతచిత్తములై, నిమీలితనేత్రములై, మౌనవ్రతమూని వానిచుట్టును బరివేష్టించి కూర్చుండి సేవించును. ౧౧

ఓ వ్రజాంగనలారా! స్రగవతంస విలాస భాసురుడై బలరామునితో గూడి ఆ శ్రీకృష్ణుడు, స్వయముగా నానంద సముద్రమున మునుగుచు, గిరివరసానువులయందు భువన మోహనమైన వేణువు నూదుచు, సమస్తప్రపంచమును ఆనంద రసతరంగములలో ముంచియెత్తునపుడు___ ౧౨

మహదతిక్రమ మొనరించినవాడ నవుదునో యను శంకతో మేఘుడు మందమందముగా గర్జిలును. అంతియగాని, ఆతని వేణుగానధ్వని కంతరాయమును గూర్పబోడు. మఱియు నాతడు

సుహృదమభ్యవర్ష త్సుమనోభి
శ్ఛాయయా చ విదధత్ ప్రతపత్రమ్. ౧౩

వివిధగోపచరణేషు విదగ్ధో
వేణువాద్య ఉరుధా నిజశిక్షాః,
తవ సుతః సతి యదాధరబింబే
దత్తవేణు రనయత్ స్వరజాతీః. ౧౪

సవనశ స్తదుపధార్య సురేశాః
శక్రశర్వపరమేష్ఠిపురోగాః,

తనకు సవర్ణుడై సఖితన మిత్రు డగు నా శ్రీకృష్ణునిపై పూవులను బోలె సన్నని తుషారములను గురియుచు, తన ఛాయతో నల్లని ఆతపత్రమును బట్టెను. ఇట్టి సకలజగన్మోహనుడైన ఆ శ్రీకృష్ణు నెడసి మన మెట్లు నిలువగలము? ౧౩

ఓ యశోదా! నీ కుమారు డగు శ్రీకృష్ణుడు అతిచతురుడు సుమా! ఆతడు నానాగోపక్రీడావిశేషములయందును అందె వేసిన చేయి. ఆతడు గానవిద్య నతికుశలుడు. నిషాదర్షభాది స్వరాలాప భేదముల నన్నిటిని స్వయముగానే నేర్చినాడు. ఆతడెల్లరకును గురువు. కాని, ఆతనికి మాత్రము ఎందును గురు వెవ్వడును లేడు. అట్టి గాయకశిఖామణి యగు నా శ్రీకృష్ణుడు నిజాధరబింబమున ఆ వేణువు నూది మధురస్వరమును వెలువరించినంతన___ ౧౪

శక్ర శర్వ పరమేష్ఠి ప్రభృతు లగు సురేశ్వరు లెల్లరు ఆనమితకంధరులై మంద్ర మధ్యమ తార భేద క్రమమున వినవచ్చు నా గీతరవము దెస వీను లిడి మారుమారు విని . తాము

కవయ ఆనమితకంధరచిత్తాః
కశ్మలం యయు రనిశ్చితతత్త్వాః. ౧౫

నిజపదాబ్జదళై ర్ధ్వజవజ్ర
నీరజాంకుశ విచిత్ర లలామైః,
వ్రజభువః శమయన్ ఖురతోదం
వర్ష్మధుర్యగతి రీడితవేణుః. ౧౬

వ్రజతి తేన వయం సవిలాస
ప్రేక్షణార్పితమనోభవవేగాః,

స్వయముగా నాగానవిద్యయందు నేర్పరులును తదభిజ్ఞులు నయ్యు శ్రీకృష్ణునిగానమునందలి విశేషమును భేదమును సమ్పూర్ణముగా తెలిసికొననేరక, తద్వశులై మిక్కిలి మోహమును నొందుచు నుందురు. ౧౫

ధ్వజములు వజ్రములు పద్మములు అంకుశములు మున్నగు విచిత్రచిహ్నములతో మనోహరములు మృదుతరములు నగు నిజపాదారవిందదళములతో వ్రజభూమికి గోసంచారవశమున వానిగిట్టలదెబ్బలతో గలిగిన బాధ నడగించుచు, కలభసుందరగమనుడగు నా వ్రజనందనుడు సవిలాసముగా వేణువు నూదుచు—— ౧౬

బృందావనమున కేగుచునుండు నయ్యవసరమున, మేము, విలాస విధుర మధుర ప్రేక్షణార్పిత మనోభవ వేగోద్వేగల మయి, ఆ గానముచే వృక్షములస్థితికి అనగా నిశ్చలత్వమునకు బ్రాపింపజేయబడి ఆకులతతో మహామోహముతో మా చీరలు లెస్సగా నిలిచియున్నవో లేక ముడిపట్టున వీడిపోయినవో, మా

కుజగతిం గమితా న విదామః
కశ్మలేన వసనం కబరీం వా. ౧౨

మణిధరః క్వచి దాగణయన్ గా
మాలయా దయితగంధతులస్యాః,
ప్రణయినోఽనుచరస్య యదాంసే
ప్రక్షిపన్ భుజ మగాయత యత్ర. ౧౩

క్వణిత వేణురవ వంచిత చిత్తాః
కృష్ణ మన్వసత కృష్ణగృహిణ్యః,
గుణగణార్ణవ మనుగమ్య హరిణ్యో
గోపికా ఇవ విముక్తగృహాశాః. ౧౪

కొప్పులుసరిగా నున్నవో లేవో కూడ ఎఱుగనివారమై ముగ్ధలమై పోదుము. అట్టి మనోమోహనుడైన ఆ శ్రీకృష్ణుని బాసి మే మింత వగ లెట్లు సహింప గలుగుదుము ? ౧౨

మణిహారములు దాలిచి, దివ్యగంధములను వెదజల్లు తులసీదామమును బూని, వచ్చు నావులను లెక్కవెట్టి పరామరిసించుచు, అనుచరు డగు నొక గోపాలకుని భుజముపై తన భుజ మిడి సవిలాసముగా నా వ్రజకిశోరుడు దివ్యమైన వేణుగానము నారంభించినంతన— ౧౩

క్వణిత వేణురవ వంచిత చిత్తములై కృష్ణసారవధువులా క్షణమే బయలుదేఱి గోపికల మైన మనవలెనే తమతమ గృహములపై నాశలు పాసి, గుణగణసముద్రుడైన యా శ్రీకృష్ణునే దరిసి, ఆతనిసమీపముననే నిలిచి, అనన్యభావముతో సేవించుచు నుండును. ౧౪

కుందదామకృత కౌతుకవేషో
గోపగోధనవృతో యమునాయామ్,
నందసూను రనఘే! తవవత్సో
నర్మదః ప్రణయినాం విజహార. ౨౦

మందవాయు రనువా త్యనుకూలం
మానయన్ మలయజస్పర్శేన,
వందిన స్తముపదేవగణా యే
వాద్యగీతబలిభిః పరివవ్రుః. ౨౧

ఓ మహాభాగ్యవతీ! యశోదాదేవీ! నీకుమారుడు, ఆ నందనందనుడు కుంద కుసుమ దామ కృత కౌతుక వేష విలాసుడై గోపగోధనములతో గూడ సాయంసమయమునందు వ్రజమునకు మరలి వచ్చుచున్నాడు. అదే తన శ్రమ యంతయు బాయ యమునానదిలో దిగి తనయం దత్యంతము ప్రణయమున నున్న ప్రియస్నేహితుల కెల్లరకును మహానందమును గూర్చుచు ఓలలాడుచు, నీటిజల్లుల యాట లాడుచు, విహరించుచున్నాడు. అది గమనించి—— ౨౦

మలయజమువలె శీతలస్పర్శమై వాయువు మందమందముగా సంచరించుచు, నాతని సేవించుచున్నది. గంధర్వాదిగణములు వందిమాగధులువలె నా శ్రీకృష్ణుని వాద్యగీతబలివిధానములతో సేవించుచున్నారు. ౨౧

ఓ గోపికలారా! అదుగో శ్రీకృష్ణుడు సాయంతన సమయ మగుటచేత ఇంటికి మరలి వచ్చుచున్నాడు. ఆ మోహనమూర్తి, గోవర్ధన గిరి నుద్ధరించి, వ్రజమును గోవులను

వత్సలో వ్రజగవాం యదగధ్రో
వందమానచరణః పథి వృద్ధైః,
కృత్స్న గోధన ముపోహ్య దినాంతే
గీతవేణు రనుగేడితకీర్తిః. ౨౨

ఉత్సవం శ్రమరుచాపి దృశీనా
మున్నయన్ ఖురరజశ్ఛురితస్రక్,

మనలను గాపాడి యున్నవాడుగదా. ఆతడు నిరంతరము మన క్షేమమునే మనహితమునే కోరుచునుండును. అందువలన నాతని విరహమున నుడికిపోవుచున్న మన కెల్లరకు సుఖమును గూర్ప నిట కేతెంచుచున్నాడు. అదిగో, వ్రజవృద్ధు లాత్రోవను వానిని గని బిరబిర దరియ నరిగి, వినమితకాయులై వానియడుగు తామరపూవులకు మ్రొక్కుచున్నారు. అనుచరులగు గోపాలకు లెల్లరు తన కీర్తిని గానము చేయుచు నుండగా ఉత్తమ శ్లోకు డగు నా శ్రీకృష్ణుడు మధుర మోహన వేణు గానమున గోధనము నెల్ల బిలిచి మరలించి తోలుకొనుచు వ్రజమున బ్రవేశించుచున్నాడు. ౨౨

అదిగో, శ్రీకృష్ణునిమెడలోని హారములు మాలలు, గోవులయు గోవత్సములయు కాలిగిట్టలయు పాదములయు ధూళితో నిండి ధూసరములై యున్నవి. అదిగో, ఆతని ముఖమున పశు లెల్ల గోవులను కాచి మేపిన శ్రమము స్పష్టముగా గనబడుచున్నది. అట్లు శ్రమతో నున్నను ఆత డొక అనిర్వాచ్య మగు నందముతో మా కన్నులకు విందులు గూర్చు

దిత్సయైతి సుహృదాశిష ఏష
దేవకీజఠరభూ రుడురాజః. ౨౩

మదవిఘూర్ణితలోచన ఈష
న్మానదః స్వసుహృదాం వనమాలీ,
బదరపాండువదనో మృదుగండం
మండయన్ కనకకుండలలక్ష్మ్యా. ౨౪

యదుపతి ర్ద్విరదరాజవిహారో
యామినీపతి రివైష దినాంతే,
ముదితవక్త్ర ఉపయాతి దురంతం
మోదయన్ వ్రజగవాం దినతాపమ్. ౨౫

చున్నాడు. దేవకీదేవిగర్భ మనెడి పాలవెల్లిలో నుదయించిన ఆ శ్రీకృష్ణచంద్రుడు ప్రాణస్నేహితల మగు మన సంతాపములను బోగొట్టి అత్యంత మాహ్లాదమును గూర్చ ఇక మనదగ్గఱకు రాగలడు. అదిగో, ఆ దయ ఆతనిముఖమున గోచరించుచున్నది.

మదముచే నొకింత విఘ్నూర్ణితములైన లోచనములతో, దివ్యగంధభరితమైన వనమాలతో, ఈషత్పక్వ బదరఫల పాండుర వదన మండలముతో, కమనీయదర్శనుడై, కనకకుండలలక్ష్మితో మృదుగండమండలమును మండితము నొనరించుచు, తన కనుగు నెచ్చెలు లగువారి నత్యంతము గారవమున పరామరిసించుచు —

ఆ యదుపతి, కలభ సుందర విహార విభ్రమమున మనోహరుడై, ప్రముదితవక్త్రమున నతిరుచిరుడై, వ్రజవాసులయు గోవులయు దురంతదినతాపము నెడలించుచు ఇదే, యామినీపతి వలె దినాంతమున నరుదేరుచున్నాడు. ౨౫

శ్రీ శుక ఉవాచ

ఏవం వ్రజస్త్రియో రాజన్ ! కృష్ణలీలానుగాయతీః,
రేమిరేఽహస్సు తచ్చిత్తా స్తన్మనస్కా మహోదయాః. ౨౬

ఇతి శ్రీమద్భాగవతే దశమస్కంధే గోపికాయుగళగీతం
నామ పంచత్రింశోఽధ్యాయః.

శ్రీ శుకుడు చెప్పెను

ఇట్లు వ్రజాంగనలు శ్రీకృష్ణలీలలను గానము చేయుచు, తచ్చిత్తలు, తన్మనస్కలు, మహాభాగ్యవతులు నయి పగళ్ళ యందు శ్రీకృష్ణునియందే రమించుచు ప్రొద్దు బుచ్చిరి. ౨౬

ఇది శ్రీమద్భాగవతము దశమస్కంధమున గోపికా
యుగళ గీత మను ముప్పదియైదవ యధ్యాయము.